REGD. NO. A. 40 — విడి ప్రతి 0-3-0 — శుక్రవారం 31-10-58

జమీన్ రైతు

సంపుటి 30 ; మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ; సంచిక 44

నెల్లూరునగరంలో ఒక్కరోజు అరాజకరాజ్యం!

విద్యార్థులు రైళ్లనాపారు : సంఘవిద్రోహశక్తులు స్వైరవిహారంజేసినవి : మూగసాక్షులుగా పోలీస్ చూస్తూకూర్చున్నది

రెచ్చగొట్టిన నాయకులు అదుపులో పెట్టలేక పరాభవపడ్డారు!

కలెక్టరు జోక్యంతో పెద్ద విపత్తు తప్పినది

నెల్లూరు పట్టణంలో యీ వారంలో ఒక్కరోజు – 25 తేదీ – అరాజక శక్తులు రాజ్యంజేసినవి. రైళ్లు ఆపబడినవి; రైల్వేఆస్తికి నష్టం కల్గించబడింది; గూడ్సుషెడ్డు ముట్టడికి ప్రయత్నం జరిగింది; టవునులో బస్సులు, బండ్లు, కార్లు, రిక్షాలు కడకు సైకిళ్లుగూడా నడవకుండా నిరోధింపబడినవి; అంగళ్లు, హోటళ్లు, షెర్మిస్సులు, విద్యాలయాలు వగైరాలన్నీ నిర్బంధంగా మూయించబడినవి; అనాడు పౌరజీవితమే పూర్తిగా స్తంభించిపోయింది. టవునులో దుష్టశక్తులు యింత విజృంభించినా పోలీస్‌మాత్రం తగినంత జాగ్రత్తవహించలేదు; మూగ సాక్షులుగా చూస్తూ కూర్చున్నది.

25 రోజులుగా సాగుతుండిన వి. ఆర్. కాలేజి విద్యార్థులసమ్మె, ఆనాడు విధ్వంసక రూపాన్ని ధరించింది. ఆనాటి దౌర్జన్యాలకు కేవలం విద్యార్థులమీద నింద వేయుటేమాగాని, యీ అవకాశాన్ని కమ్యూనిస్టు పార్టీలాంటి అరాజక శక్తులు సుసంఘటితంగా వినియోగించుకున్నవని చెప్పకతప్పదు. ఆనాడు జరిగిన చర్యలుచూస్తే యివి నిర్ణీత పథకాన్ననుసరించి జరిగినవా అనిపిస్తున్నది.

విద్యార్థుల స్వాధీనంలో వున్నంతవరకు సమ్మె ప్రశాంతంగానే నడచింది. విద్యార్థి నాయకులుగాని, విద్యార్థులుగాని 24 తేది వరకు దౌర్జన్యాలు జరపడంగాని, దౌర్జన్యాలు సాగించడంగాని, ఎవ్వరికన్నా పరుషంగా వ్యవహరించడంగాని జరగలేదు. అందువల్లనే అన్నిరోజులు సమ్మె జరిగినా, విద్యార్థులు పౌరుల వ్యతిరేకతకు గురికాలేదు.

కాని 24 తేది మధ్యాహ్నంనుండి పరిస్థితులు మారినవి. ఎవరి ప్రోత్సాహమో, ఏమోగాని విద్యార్థులు శాంతియుత ఆందోళనకు స్వస్తి చెప్పారు. కమిటీ సభ్యులమీద బలప్రయోగం చేసైనా రాజీనామాలిప్పించాలనే కార్యక్రమాన్ని చేపట్టినట్లుంది. తంగన్న యింటికిపోయి, అతనిని నానామాటలనాడి, యింటిముందున్న చెట్టు చేమ నాశనంజేసి పోయారట. ఆర్యాన్ గారినిగూడా చుట్టుముట్టి ఛీఛీలాడిలాజేసి రాజీనామా యిస్తావన్నంతవరకు కదలనివ్వలేదట; ట్రంకురోడ్డులో ఏనుగ సుందరరామరెడ్డిగారినిగూడా ముట్టడించారు; వారికారు హైర్లకు గాలితీసేశారు; వెనుక గ్లాసు ఒకటి పగలగొట్టారు. 24 తేది విద్యార్థుల దౌర్జన్య కార్యక్రమం యీ చిన్న సంఘటనలకు మాత్రం పరిమితమైనట్లుంది.

25 తేది కార్యక్రమ నిర్ణయం!

25 తేది జరుగవలసిన కార్యక్రమాన్ని గూర్చి, 24 రాత్రి రహస్యంగా జరిగిన కార్యాచరణ సమితి సమావేశంలో చర్చించబడి, కొన్ని నిర్ణయాలు తీసుకోబడినవట. రైళ్ళ నాపాలని; ఏ. సి. సుబ్బారెడ్డిగారి యింటిమీద దాడిజరపాలని; కలెక్టరు ఆఫీసుకు వెళ్లకొద్దిగాపోయి తమ కోర్కెలు కలెక్టరుచేత ఒప్పించాలని తీర్మానించుకున్నట్లు విశ్వసనీయంగా తెలి

—తరువాయి 7-వ పేజీలో

బాధ్యులెవరో విచారణజరగాలె

నెల్లూరుసంఘటనలపై ఇండియన్ఎక్స్‌ప్రెస్ వ్యాఖ్య

రైల్వేకాళుకు ఆస్తినష్టం, నెల్లూరు నగరానికి పరువునష్టం తెచ్చిన ఈ విధ్వంసక చర్యలను ప్రజలతోపాటు అనేక పత్రికలుకూడా గర్హించాయి. దేశంలోని ప్రధాన పత్రికలలో ఒకటైన 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' యీ నెల 28 నాటి సంచికలో యీ సంఘటనలను గురించి యిలా వ్యాఖ్యానించింది.

"దిగ్భ్రమకొల్పే ప్రదర్శన"

"నెల్లూరులో జరిగిన సంఘటనలు సామ్యంలేనివి కాకపోయినా, కాల పెరుగుదలను నిరసిస్తూ సమ్మెజరిపిన విద్యార్థుల హద్దుమీరిన దుష్ప్రవర్తన అనేకులను దిగ్భ్రాంతులను చేస్తుంది. రైళ్లను జరిగిన ఆలస్యాన్ని, బుద్ధిపూర్వకంగా జరుపబడిన రైల్వే ఆస్తినష్టాన్ని ఎవరూ గర్హించకమానరు. కాని ఇంతకంటె ఘోరమైన విషయం, విద్యార్థుల సానుభూతిపరులు ప్రదర్శించిన అరాజక ప్రవర్తన. వీరు తమ యీ దుష్ప్రవర్తన ద్వారా విద్యార్థుల వాదానికి నష్టాన్ని మాత్రమే కల్గించినవారౌతారు. ఈ సంఘటన లనుగూర్చి దర్యాప్తుజరిగితే, నష్టం పరిమితి

—తరువాయి 7-వ పేజీలో

మెయిల్ సంపాదకీయం

'గర్హనీయం!'

'మెయిల్' పత్రిక 29 తేది తన సంచిక సంపాదకీయంలో నెల్లూరు సంఘటనలను నిరసిస్తూ యిట్లా వెలిబుచ్చింది.

"నెల్లూరు పట్టణాన్ని అపఖ్యాతిపాలు చేస్తూ యిటీవల జరిగిన సంఘటనలు తీవ్ర ఆందోళనను కల్గించగలవు......స్థానిక కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు జీతాలు పెంచడాన్ని ఆక్షేపించారు. వారు, ఆధునిక రాజకీయ పరిభాషలో "ప్రత్యక్ష చర్య"కు గడంగుటకు నిర్ణయించుకున్నారు. దీని ఫలితముగా, పెల రోజులపాటు జరిగిన 'సమ్మె' వల్ల చదువు పాడుగావడమేగాదు; తీవ్ర సంక్షోభాన్ని కల్గించుటలో సదవకాశం కొరకు ఎల్లప్పుడూ నిరీక్షించే దుష్టుల చర్యలవల్ల పట్టణ శాంతికే ప్రమాదం ఏర్పడడం జరిగింది. అంతేగాదు ప్రభుత్వ ఆస్తికిగూడా ఎక్కువ నష్టం కలిగింది. ఈ పురోగం రైలుస్టేషనుమీద విరుచుకపడి, అక్కడా ఆస్తికి – అందులో విలువైనవాటికిగూడా నష్టం సంభవించింది..."

"ఈ సంఘటనలనుగూర్చి నిష్పక్షపాతంగా విచారణలు, దర్యాప్తులు జరుగగలవు; కాని పీటికన్నా, తమ ప్రవర్తనలోని అవివేకాన్ని విద్యార్థులు గుర్తించడం ముఖ్యం"

నిర్మల స్పెషల్ * * *

కాఫీ పొడి – వక్క పొడి
కాఫీ గింజలు వేయించినవి
పచ్చివి అమ్మబడును

నిర్మల కాఫీవర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు



(గత సంచిక తరువాయి)

అకంపనుని వింటిదెబ్బకు వానరులు కట్టు కొనలేక భయముతో నలుదిక్కులకు పరుగెత్త నారంభించిరి. వారినిగాంచి హనుమంతుడు త్వరితగతిని రణమధ్యమున ప్రవేశించి అకం పను నెదుర్కొనెను. తమ నాయకుడగు హనుమంతుని గాంచినంతనే వానరులు సంతోషభరితులై ఉత్సాహముతో ఆంజనే యుని చుట్టుకొని వానికి సాయము చేయుచు శౌర్యసాహసములతో యుద్ధము సేయం దొడం గిరి. పర్వతాకారునివలె తన యెదుటనున్న హనుమంతునింజూచి అకంపనుడు వానిపై బాణవర్షము కురిపించెను. హనుమంతుండా రక్కసుని బాణముల నరికివేయక నొక పెద్ద బండరాయినిగొని తలపైకెత్తుకొని గిరగిరంద్రిప్పి అకంపనునిపై విసరబోయెను. ఇం తలో నా రక్కసుండది గ్రహించి అర్ధచంద్ర బాణముచే హనుమంతుని చేతనున్న రాయిని నుగ్గుచేసెను. వాయుపుత్రుండంత కట్టలుక పూని మచ్చరముతో తన దేహమును పెం పొందించి సూర్యుని మాడ్కి దేదీప్యమాన ముగా తేజరిల్లుచు గొప్ప వృక్షమును పెక లించి దానితో అకంపనుని రథమును గూల్చెను. అకంపనుడంత తీక్ష్ణ బాణములతో నెదుర్కొనంగా ఆంజనేయుడు మరియొక పెద్ద వృక్షమును పెకలించి దానిని త్రిప్పుచు అకంపనునిపై విసరంగా నా యేటుతో నా రక్కసుండు నేలబడి యూర్చెను. అట్లు కంప నుడు వధింపబడుటనుజూచి రాక్షససేన భూకంపము వచ్చినప్పుడడవిలోని మహావృక్ష ముల పగిది గడగడవడంకుచు పరుగుపాటొంది ప్రాణముల బిగ్గపట్టుకొని మొండెములతో నిండియున్న రణభూమిని భీతిచే నొదలి పారి పోవుచుండ వానరులు వారిని తరిమితరిమి కొట్టిరి. అట్లు మిగిలిన రక్కసులు లంకలో ప్రవేశించి జరిగిన వృత్తాంతము వెల్లడించిరి. విజయగర్వితుండైన హనుమంతుని వానరులెల్ల చుట్టుముట్టి వాని శౌర్యమునుగూర్చి బిగ్గరగా పలుమారు శ్లాఘించిరి.

లంకాపురములో రావణుడు అకంపనుని వధ వృత్తాంతము తెలిసి మొట్టమొదట కట్ట లుకపూని పిదప మనమున కొంచెము విన్నం దనము గదుర చేయవలసిన కర్తవ్యమును గూర్చి యాలోచించి మరునాడుదయమునే బయలుదేరి తన సేనాగారములన్నియు పర్య టించి, వ్యూహములుగానిల్పి లంకాపురమును కావలికాయుచుండు రాక్షసవీరులనుగాంచి, శత్రువులు చుట్టును ముట్టడించుట నెఱిగి సైన్యాధ్యక్షుండగు ప్రహస్తునిం గాంచి, "మనము పర్వత మీ వానరుల ముట్టడి అరికట్ట వలసియున్నది. సకలసేనలగొని వానరనాయ కుల వధించుట ముఖ్యము. నేనో - కుంభక ర్ణుడో, నీవో - ఇంద్రజిత్తో, నికుంభుడో యుద్ధభారమును వహించి సేనను తోడ్కొని పోవలసియున్నది. ఈ కార్య మస్మల కందరకు కర్తవ్యము కాదు. కాన నీవు సేనగొని యుద్ధభూమికేగుము. నీవు యుద్ధమునకు బల ...

చపలచిత్తులైన వానరులు పరుగుకెత్తనారం భింతురు. చపలచిత్తులగు వానరులకు యుద్ధ నైపుణ్యము తెలియదు. అట్లు వానరులు పరుగు లెత్తంగా రామలక్ష్మణులు విధిలేక నీకు వశు లగుదురు. ఎల్లప్పుడు వారు మనల నెట్లు ఎది రింపఁ గలుగుచున్నారు? ఇప్పుడు నీ అభిప్రాయ మేమో తెలుపుము?" అని అడుగంగా ప్రహ స్తుడు రావణునికి వినమ్రుండై ఇట్లనియెను. "ప్రభూ! మున్ను మనము మంత్రాంగముతో నాలోచించిన పగిదియే కార్యములు జరుగు చున్నవి. ఆదిలో నేము సీతను వారికి ఒప్పం జెప్పి శాంతిని కలుగచేయుమని మనవిచేసి కొంటిమి. లేదేని యుద్ధము సంభవించునని అప్పుడే అనుకొంటిమి. ఓ రాజా! నాకు తిండి బట్టనిచ్చి గౌరవించిన నీకు అదనువచ్చినప్పుడు సంతోషపెట్టుట నా ముఖ్యకర్తవ్యము. నేను నా ప్రాణమును, నా యాలుబిడ్డలను, నా సర్వస్వమును త్యాగము చేయుటకు సిద్ధముగా నున్నాను. నీ కోరిక ప్రకారము నేను సేనను నడుపుటకు పూనుకొనెను."

నలు ఖడ్గములు, శూలములు, గండ్రగొడ్డళ్లు, బాణములతో వానరుల నెదుర్కొనిరి. వాన రులు రాళ్లవాన కురిపించియు, రక్కసులు బాణవర్షమును గురిపించియు బాహుబలము లతో నొండొరులు మర్దించుకొనియు రక్తము గ్రక్కుచు రణభూమి అంతయు వీర స్వైర విహారము గావించిరి. ఇరువైపుల పెక్కురు నేలగూలిరి. యుద్ధభూమి అంతయు రక్తమ యమాయెను. ప్రహస్తుని మంత్రులలో నరాం తకునితో ద్వివిదుడు, సమున్నతునితో దుర్ము ఖుడు, మహానాదునితో జాంబవంతుడు, కుంభహానునితో తారుడు తాంకిల్లి ఎదుర్కొని రక్కసుల వధించిరి. దానింగాంచి ప్రహ స్తుడు మండిపడుచు వానరులపై ఆశేషబాణ వర్షము కురిపించుచుండఁగా వానరముఖ్యుడు నీలుడు వానింగాంచి ఎదుర్కొనెను. ప్రహస్త నీలులకు ఘోరపోరాటము జరిగెను. నీలుని దేహమంతయు ప్రహస్తుడు శరము లతో నింపెను. నీలుడు వానిని లక్ష్యపెట్టక ప్రహస్తుని రథము విరిచివిడిచెను. అంత ప్రహస్తుడు ముసలాయుధముగొని నీలునిపైకి ఉరికెను. నీలుడు రక్కసుండు వచ్చు నంతలోపలనే నొక పర్వతశిలను గొని వాని శిరముపై బడవైచెను. ప్రహస్తుడట్లు శిరము బ్రద్దలుకాఁగా ప్రాణములంగోల్పోయి మొదలు నఱికిన మహావృక్షము పగిది నేలగూలెను. సేనాధిపతి వధింపఁబడుటను జూచి రాక్ష సులు చెల్లాచెదరై లంక ప్రవేశించిరి. నీలుడు విజయగర్వముతో వానరుల మన్ననఁబొందిన వాడై రామలక్ష్మణులకడ కేఁగి వారికి మ్రొక్కి జరిగినదానిని విన్నవించెను. రామ లక్ష్మణులు నీలుని శౌర్యధైర్యముల శ్లాఘించి అభినందించిరి.

యుద్ధభూమికి రావణుని రాక

అట్లు ప్రహస్తుడు రావణునికిచెప్పి గొప్ప సైన్యమును సకలాయుధములతో పెద్ద ప్రయ త్నముతో నాయత్తపఱచెను. ధర్మశాస్త్ర ప్రకారము సేవలయులుదేలుటకు ముందు అగ్నిహోత్రమునందు నేల్ములు వేల్చుట, అభి మంత్రములతో పూజలుగావించుట మొదలగు క్రతువులను యథావిధిపల్పిన తదుపరి సైనికులు ఆయుధధరులై రావణునికిఁ బ్రణమిల్లి పిడ్కొని ప్రహస్తునివెంట బయలుదేఱిరి. భేరీమృదంగ దుందుభుల మ్రోతలు మిన్ను ముట్టుచుండ ప్రహస్తుడు సేనలగొని మేటి రథము నధిరోహించి నలుగురు మంత్రులు వెంటరాఁగా రణరంగమునకు అట్టహాసముగా బయలుదేరెను. మార్గము నాతనికి నేక దుశ్శ కునములు గోచరించెను. కాని వానినాతఁడే మాత్రము లక్ష్యపెట్టలేదు. ఆ విధముగా ప్రహస్తుడు కోటదాటి తూర్పువాకిట వచ్చుచుండఁగా వానరులుగాంచి కదనుత్సా హవంతులై గొప్ప వృక్షములను, గొప్పబండ లను గైకొని సింహనాదములు గావించుచు యుద్ధమునకు సిద్ధులైరి. రాక్షసులన్నియో అగ్నిం జొచ్చు శలభముల పగిది వానర సైన్యమును జొచ్చిరి. అపక్రపరాక్రమముతో వచ్చుచున్న ప్రహస్తుని శ్రీరాముడుగాంచి విభీషణుని, "భయంకర సైన్యమును వెంటనిడుకొని వచ్చు చున్న ఈ బలవంతుడెవ్వఁడో చెప్పుము." అని అడిగెను. అంత విభీషణుడు రామునికి, "ప్రభూ! వీఁడు రావణుని సైన్యాధిపతి ప్రహస్తుడు. రావణుని సైన్యములో మూఁడవ వంతు సేన వీని వశమున నుండును." అని తెలియఁజేసెను.

వానర రాక్షసులకు తీవ్ర యుద్ధ మారంభ మాయెను. వానరులు బండరాళ్లను, చెట్లను బలుసగొని రక్కసుల నెదిరించిరి. రక్క ...

సైన్యాధిపతి ప్రహస్తుడు అగ్నిపుత్రుం డగు నీలునిచే సమరమున మడియఁగా మిగిలిన రక్కసులు వెఱపొంది లంకలోనికి పరుగిడి రాక్షసేంద్రుని కావార్త నెఱింగించిరి. రావ ణుండా వార్తవిని ప్రహస్తుని మరణమునకై కొంతతడవు శోకించి తదుపరి ఆగ్రహపరుండై దరినున్న రక్కసులను గాంచి "ఇంద్రాది దేవ తల నైతము గెల్చిన నా సైన్యాధ్యక్షుడు ప్రహస్తుడు కేవలము వానరులచే సంహరిం పఁబడెను. ఇఁక మనము శత్రువు నుపేక్షిం చుట తగదు. కావున నేనే యుద్ధరంగమునకు వెడలి శత్రు వినాశనము గావింతును. నా బాణపరంపరలచే రామలక్ష్మణులను, వాని వానరసైన్యమును దహింపఁజేసెదను," అని గంభీరముగా పలికి రావణుడు మేటి వారు వంబుల పూన్చిన అగ్నిహోత్రుని కైవడి వెలుఁగునట్టి రథము నధిరోహించి, భేరీ మృదంగ శంఖకాహళాది వాద్యముల మ్రోతలు మిన్నుముట్టుచుండఁగా రాక్షస వీరులు వెంబడించుచుండ ప్రళయ కాలాంత కుండైన రుద్రునిపగిది పట్టణము వెలువడివచ్చి వృక్షములను, రాళ్లను ఆయుధములుగాఁ దాల్చి మహాసముద్ర ఘోషవలె ప్రతిధ్వనిం చుచు సింహనాదములు గావించుచున్న ఆ కేవ వానరసేనను గాంచెను. రణరంగమున కేతెం చిన భయంకర రాక్షససేనను గాంచి శ్రీరామ చంద్రుడు "ఈ సేన ఎవరిది?" అని విభీష ణుని అడిగెను.

అంత విభీషణుడు రావణునితో వచ్చిన యోధుల యొక్కయుధుల తెలిపి గూర్చి రామునికిట్లు వివరించెను. "శ్రీప్రభూ! ఎఱ్ఱని మోముకలిగి ఏనుఁగు మాపురమునపై కూర్చున్నవాఁడు నతఁడియొ అకంపనుడు. ఈ వయింఁ ను ...

కూర్చుండి తన ధనుస్సును జళిపించుచున్న వాఁడు వరబలముగల ఇంద్రజిత్తు. మహా కాయుఁడై రథమున కూర్చున్నయాతఁడు అతి రథుఁడు. ఏనుఁగుమీఁద నెక్కి భీకరముగా నఱచువాఁడు మహోదరుఁడు. గుఱ్ఱముమీఁద కూర్చుండి ప్రాసాయుధమును దాల్చినవాఁడు పిశాచుఁడు. ఎద్దునెక్కి వాఁడి మొనవాలు పూని వచ్చువాఁడు త్రిశిరుఁడు. ఆ ప్రక్క నున్న రాక్షసవీరులు, కుంభుఁడు, నికుంభుఁడు, నరాంతకుఁడు మొదలగు యోధులు. అదిగో! మహేంద్రపర్వతమువలె ఉన్నతమైన దేహము కలిగి, కిరీటమును ధరించి గుణమనిశాలి వెలుఁ గొందుచు పూర్వము శేల్వుల గర్వము నడఁ చిన యమరేంద్రుఁడు, రావణుఁడు రథమున శ్వేతచ్ఛత్రముక్రింద కూర్చుండి సూర్యుని కైవడి తేజరిల్లుచున్నవాఁడు." ఆ విధముగా విభీషణుఁడు ఎదిరిసేనను వివరింపఁగా రాఘ వుఁడు రాక్షసేంద్రునింగాంచి అతని రాజ దర్పమును మహాతేజోరూపమును పరికించి తను విస్మయమొంది, "అహా! రావణుఁడు ఎంత ప్రతాపశాలి! ఎట్టి దీప్తిగలవాఁడు! నిక్కముగా నితఁడు గొప్పవీరుఁడే. కాని మహా క్రూరుఁడుగాన వీని తుదముట్టింప వల సినదే. ఈ పాపాత్ముఁడు విధివశమున నేఁడు నాకంట బడినాఁడు," అని పలికి శ్రీరా ముఁడు వింట బాణము సంధించి లక్ష్మణ సమేతుఁడై నిలువఁబడెను.

(శేషము)

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 102 of 53. E. P. 416 of 57.

పార్లపల్లి యానాదిరెడ్డి ... —వాది.

మోచర్ల నరసయ్య పురఫ్ తిమ్మయ్య } —ప్రతివాది.

యావన్మందికి తెలుపడమేమనగా:- ప్రతి వాది తా॥ యూదగాలి గ్రామములో వుండు పట్టా నె 258 రు సర్వే నె 63/2-2 రు మాగాణి య 1-00 ట్ల భూమిని 24-11-58 తేదిన పగలు 11 గం॥ మొదలుకొని పై కోర్టువారు యేలము వేయుదురు.

సర్కారుపాట రూ. 500/- లు.

—కె. కోదండరామయ్య - వాదిఅడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

O. S. 137 of 58. I. A. 718 of 58.

(1) పేరం పెదనాగిరెడ్డి (2) పేరం వెంకట సుబ్బారెడ్డి Representing Villagers యఱ్రబోలపల్లె - దరిశి తా॥ —వాదులు.

(1) బొందల కొండయ్య (2) పుస్తెల పిచ్చయ్య (3) బొందల పిచ్చయ్య (4) జనమాల చవు దయ్య (5) ఆ. చన్నయ్య (6) బొందల కోట య్య (7) గుండాల అంకయ్య - యఱ్రబోలప పల్లె - దరిశి తా॥ —ప్రతివాదులు.

లంకోజనపల్లె గ్రామములోని బల్లెర్లబావి కంచెలోనికి యఱ్రబోలపల్లె గ్రామరైతులు యావన్మందికిగల పశువులు మేపుకొనే ఆనాది హక్కు స్థిరపరచు కొనుటకున్ను పర్మనెంటు ఇఞ్జంక్షను కున్ను పదరు గ్రామస్థులందరి తర ఫున వాదులు రెప్రజెంటేటివ్ కెపాసిటీలో దావా దాఖలుచేసి వ్యవహరించుటకు పర్మి షను దయచేయగోరి పిటీషను దాఖలుచేసి యున్నారు. 12-11-58 తేది పిటీషను మీద నోటీసువాయిదా అయియున్నది. అభ్యంతర ములు గలవారందరు ఆరోజు పై కోర్టులో స్వయముగాగాని - ప్లీడరు ద్వారాగాని తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును.

—చిమట రామారావు - వాదిఅడ్వకేటు.

జమీన్‌రైతు చందా

1 సంవత్సరమునకు	రూ. 10-0-0
6 నెలలకు	5-0-0
విడి ప్రతి	0-3-0

హైదరాబాద్ కాంగ్రెస్ సమావేశం

చర్చలు, నిర్ణయాలు సమీక్ష

అఖిలభారత కాంగ్రెసు కమిటీ (ఏ. ఐ. సి. సి.) సమావేశాలు, ఈ నెల 24, 25, 26 తేదీల్లో, మూడురోజులపాటు, హైదరాబాదులో 'ప్రకాశంనగర్'లో, శ్రీ యు. యస్. ఢేబర్ అధ్యక్షతన జయప్రదంగా జరిగినవి. హైదరాబాద్ నగరం, సర్వోత్సాహంతో ఆ మూడురోజులూ, కళకళలాడింది. జాతీయ నాయకులను, మంత్రులను చూడడానికి, ఆంధ్రప్రదేశ్ అంతటినుంచీ వేలాది ప్రజలు వచ్చారు. ముప్పయివేలమందికి సరిపోయే పందిరి (పెండాల్, ఏమాత్రం ఖాళీ లేకుండా నిండిపోయింది. 1953లో హైదరాబాదులో కాంగ్రెసుమహాసభలు జరిగినవి. ఇప్పుడు అఖిలభారత కాంగ్రెస్ సాధారణ సమావేశం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కాంగ్రెసుసమావేశం, మనరాజధాని నగరంలో జరగడం యిదే ప్రథమం. మన ప్రియతమ నాయకులు, మన మధ్య సమావేశమై, మన జాతీయసమస్యలను చర్చించడం సంతోషకరమైన విషయం.

ఈసారి ఏ. ఐ. సి. సి. సమావేశంలో, నిరాయుధీకరణం, ఆహారోత్పత్తిలో స్వయం పోషకత్వం, రైతాంగ సమస్యలు, భూసంస్కరణలు, కాంగ్రెసులో వర్గాలు, కాంగ్రెసు సంఘనిర్మాణ సమస్యలు, తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆశయాలు గురించి సభ్యులు చర్చించారు. చర్చలకు సమాధానమిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ ఉత్తేజకరమైన ఉపన్యాసం గావించారు. కొన్ని ముఖ్యతీర్మానములుగూడ గావించబడినవి. వాటిలో, ఆహారోత్పత్తిని రెట్టింపు చేయాలన్న తీర్మానమూ, కాంగ్రెసు సంస్థావ్యవస్థీకరణకు సంబంధించిన తీర్మానము అత్యంత ప్రాముఖ్యమైన విగా భావించవలసియున్నది.

శ్రీ ఢేబర్ వివరణ

ఆహ్వాన సంఘాధ్యక్షుడైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రతినిధులకు స్వాగతం చెప్పిన తర్వాత, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఆసియాలోని కొన్నిదేశాల్లో యిటీవల సంభవించిన పరిణామాలను ప్రస్తావించి, ప్రజాస్వామ్య విధానంలో విశ్వాసం ప్రకటించారు. వివిధ సమస్యలకు శాంతియుతమైన ప్రజాస్వామిక పద్ధతులలో పరిష్కారాల్ని సాధించాలనీ, కాంగ్రెసు ప్రజలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవాలని శ్రీ ఢేబర్ ఉద్ఘాటించారు. కాంగ్రెసు అనుసరిస్తున్న మార్గం, దేశాభివృద్ధికి, శ్రేయస్సు కు దోహదం చేస్తున్నదనిచెప్తూ, పదమూడు నూత్రాల కాంగ్రెసు కార్యక్రమాన్ని, వర్కింగ్ కమిటీ, ఏ. ఐ. సి. సి. నిర్ణయాలను నిజాయితీతో అమలు జరిపితేగాని కాంగ్రెసుసంస్థ ఎక్కువసేవ చేయలేదని శ్రీ ఢేబర్ చేసిన హెచ్చరిక, దేశపురోభివృద్ధికి అన్నివర్గాల ప్రజల సహకారం అత్యవసరం అన్న కాంగ్రెసు అధ్యక్షుని సూక్తి, సభ్యుల శ్రేయస్కరదృష్టితో బాగా ఆకర్షించినవి. కాని



త్వరలో పదవి విరమణ చేయనున్న కాంగ్రెస్ సోషలిస్టు అధ్యాయంలో ప్రథమ అధ్యక్షుడు శ్రీ ఢేబర్

వారి ప్రసంగం, ఆశించినంత ఉత్తేజకరంగా లేదు.

సంతాప ప్రకటన

డాక్టర్ భగవాన్ దాస్, బులుసు సాంబమూర్తి, ఊన్నవ లక్ష్మీనారాయణ, పెరుమాళ్ స్వామిరెడ్డియార్ ప్రభృత కాంగ్రెసు సేవకుల అస్తమయానికి, ఏ. ఐ. సి. సి. తీవ్ర సంతాపాన్ని తెలియజేసింది.

శ్రీ నెహ్రూ ప్రసంగం

ఏ. ఐ. సి. సి. సమావేశంలో ఉపన్యసిస్తూ, గత పదేండ్లలో ప్రభుత్వం ఏమి సాధించింది, ఏమి సాధించలేకపోయిందీ పరిశీలించాలని విమర్శకులను నెహ్రూ కోరారు. కేవలం విమర్శనాదృష్టితో వ్యవహరిస్తున్న ప్రతిపక్షాల్ని విమర్శించారు. ప్రభుత్వ విధానాలలోని లోపాలను తెలుసుకొనడానికి కొందరు కాంగ్రెసువాదులే ప్రతిపక్ష నాయకుల దృష్టితో, విమర్శలు చేయడం విచారకరమన్నారు. నిష్పక్షపాతంగావుంటే, విమర్శకు తాను వ్యతిరేకిని కాననీ, అయితే కేవలం విమర్శించాలనే ధోరణిలో చేయబడిన విమర్శ శోచనీయమన్నారు శ్రీ నెహ్రూ.

స్వాతంత్ర్యం వచ్చినతర్వాత గత పదేండ్లలో దేశపురోభివృద్ధి కొంతజరిగిందనీ, భారతదేశ స్వరూపం మారిపోతున్నదనీ, నవభారత నిర్మాణానికి గట్టి పునాదులు వేయబడినవని చెప్పారు. ఆర్థికవంతరులు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగావున్నందున, ఆశ్చర్యకరమైన ఫలితాన్ని సాధించడం, యింతవరకూ సాధ్యపడలేదన్నారు. మనప్రజలలో తగినంత

ఢేబర్ స్థానంలో లాల్‌బహదూర్?

కాంగ్రెస్ సంస్థలో ప్రజ్వరిల్లుతు స్వార్థము, సేవావిముఖత, క్రమశిక్షణా రాహిత్యమును చక్కదిద్దలేక, తలబట్టగట్టిన శ్రీ ఢేబర్ జనవరిలో అధ్యక్షతనుండి విరమించబోతున్నారు. వారి స్థానంలో పెద్ద మనిషిగా కాంగ్రెస్ వర్గాలలో పరిగణింపబడే కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారు రావచ్చునని ఊహాగానం జరుగుతున్నది. మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పేరుగూడా వినిపిస్తున్నది. మొరార్జీదేశాయి సూచనగూడా బొంబాయి పత్రిక ఒక దానిలో కనుపించింది.

కాంగ్రెస్ అధ్యక్షత రెండవ తరగతి నాయకత్వంనుండిగాక, ప్రథమ తరగతినుండి రావడం, ప్రస్తుత క్లిష్ట సమయంలో అవసరమేమో!

మంది సాంకేతిక నిపుణులు లేరై, ప్రజలంతా కష్టించి పనిచేస్తే భారతదేశంకూడకూడ సత్వర పురోభివృద్ధి సాధించగలదని శ్రీ నెహ్రూ అన్నారు. అయినా నిరాశపడవలసిన పనిలేదనీ, ప్రపంచంలో మరేదేశమూ, ఆకొద్ది దిక్కులమధ్య యింత అభివృద్ధిని సాధించలేదన్నారు. సోషలిజం స్థాపించడానికి శాస్త్రీయ దృక్పథం అవసరమనీ, భారతదేశం ప్రస్తుతం పారిశ్రామిక యుగంలోని మారిపోతున్నదనీ, దీనికి అవరోధంగావున్న పాత సాంప్రదాయాలను ప్రజలు వదలిపెట్టిగాని దేశం పురోగమించలేదనీ, హెచ్చరిక చేశారు. ఏ. ఐ. సి. సి. లో ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం, కాంగ్రెసు వాదుల నేకాక, ప్రజానీకాన్నికూడా ఉత్తేజపరచింది; విమర్శకులకు చక్కని సమాధానాన్నిచ్చింది.

తీర్మానములు

అటువిమ్ముట నిరాయుధీకరణ, అణుపరీక్షలు నిలుపుదల జరగాలనీ, అట్టి ఒప్పందానికి రావాలని అగ్రరాజ్యాలకు, ఐక్యరాజ్య సమితి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం గావించబడింది. ఈ తీర్మానమును డాక్టర్ సంపూర్ణానంద్ ప్రవేశపెట్టారు.

కేరళ పరిస్థితి

తర్వాత కేరళ పరిస్థితిపై సెప్టెంబరు 14 తేదీన వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని, ఏ. ఐ. సి. సి. సుదీర్ఘచర్చ అనంతరం, ఆమోదించింది. కేరళలో అస్థిమిత పరిస్థితి యింకా కొనసాగుతూ, కమ్యూనిస్టేతరులపై [illegible] చ్యలు, హత్యలు జరుగుతున్నవనీ, రాష్ట్ర

—కొనసాగింపు 8 వ పేజీలో



ప్రశంసనీయమైన జయప్రకాష్ నూతనఉద్యమం

ప్రాశ్చాత్యలో జరిగిన వైపరీత్యం అందరినీ ఆలోచనకు పురిగొల్పుతున్నది. మన ప్రధాన మంత్రి ప్రధానంగా దీనికే వ్యాఖ్యానించి యున్నారు: అది గూడా చేయకుండా వుంటే, ఇంకా గంభీరంగా వుండేదని కొందరి అభిప్రాయం. ఏమైనప్పటికీ, నెహ్రూ చెప్పింది నిజం. బాధ్యానికి మూలకారణాన్ని ఆయన సూచించెను. దేశాభివృద్ధికి ఒక నిర్దిష్టమైన కార్యక్రమంలేకుండా, ఆశలు — ఆర్భాటం అధికమై, దృక్కోణం కేవలం వకాలాత్మకమై వున్నపుడు, ఇంతకంటె సత్ఫలితం రమ్మంటేవస్తుందా? — ఇదీ నెహ్రూ వాక్యపు తాత్పర్యం.

అంతవరకు బాగానేవుంది. అది పాకిస్తాన్ కథ. ఆ మన సంగతిని మనం పరిశీలించి చూచుకుంటే, మనకుపట్టిన బాధ్యానికి మూలకారణం ఏమిటి? గాంధీని మరచిపోవడమేనని జయప్రకాశ్ జీ అభిప్రాయం. అందుకని, మనం చేజేతులా చంపిన గాంధీని బ్రతికించుకొని, భారతీయ ప్రజాహితకేవానికి ప్రాణప్రతిష్ఠ చేయవలసిందని ఆయన కోరిక. ఇందుకుగాను ఆయన ఒక పథకాన్ని తెలియజేసెను. అందులోని ముఖ్యాంశములు: (1) ఎన్నికలలో పార్టీలద్వారా గాకుండా అభ్యర్థులు తమ కార్యక్రమాలను ప్రజలు నెర వేర్చుకోగలిగిన స్థితి మనకవసరం. (2) ఈలోగా ప్రస్తుతం వున్న పార్టీలను వెంటనే రద్దుచేయవలసిందని కోరడంలేదు. ప్రజాస్వామిక సోషలిజంమీద అంగీకారంగల పార్టీలన్నీ ఉమ్మడిగా కొన్నిపనులను సాగించుటకు, సాధించుటకు ఒడంబడవలెను. క్రమేపీ ఈ ధోరణి ఎక్కువకాగా, ప్రజల పనులు నెరవేర్చడానికి దిట్టమైన సంస్థలేర్పడగలవు. పార్టీలు అదృశ్యం కాగలవు. (3) ఇట్టి కార్యక్రమానికి నాందిప్రస్తావన పెద్దపార్టీ యైన కాంగ్రెస్ పార్టీనుండి జరగవలెను.

—కొనసాగింపు 8 వ పేజీలో

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

51, (మంటపాలు) ఆచారివీధి - నెల్లూరు (స్థాపితం :: 1950)

నవంబరు 1 తేదినుండి తిరుగ క్లాసులు ప్రారంభము

ఆంధ్రమెట్రిక్, S. S. L. C., P. U. C. (English)

విద్యార్థులకు 8 సంవత్సరముల ట్యుటోరియల్ అనుభవముతో మంచి శిక్షణను యివ్వబడును - గ్యారంటీ శిక్షణ - గ్యారంటీ ప్యాస్.

S. S. L. C. మెట్రిక్ (అన్ని సబ్జక్ట్సు) ఫీజు రూ. 70/- లు.

P. U. C. (English & Grammar) ఫీజు రూ. 70/- లు.

—— విద్యార్థులు యిప్పటినుండి చేరవచ్చును ——

అన్నివివరములకు:- డి. శ్రీనివాసరావు - ప్రిన్సిపాల్.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, ఆశ్వయుజ బహుళ చవితి
9 కార్తీకం, 1880. (31-10-1958)

సముచిత నిర్ణయం

భూసంస్కరణల సమస్యా పరిశీలనకు పదిహేనుమందితో గూడిన ఉపసంఘాన్ని నియమిస్తూ హైదరాబాదులో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ సంఘం నిర్ణయించడం సముచితంగా వున్నది.

సమావేశంలో ప్రవేశపెట్టుటకు అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయం వారు తయారుచేసిన "నోట్"ను పరిశీస్తే, హైదరాబాదు సమావేశంలోనే భూసంస్కరణలకు నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి, త్వరితంగా అవి అమలుజరుగునట్లు చర్య గైకొనే దృఢ సంకల్పంతోనే నేబర్ ప్రభృతులు వచ్చినట్లు స్పష్టపడుతుంది. కాని సభ్యుల వైఖరి భిన్నంగా వున్నందున, కాంగ్రెస్ అధిష్టాన వర్గం తన నిర్ణయాన్ని మార్చుకోక తప్పలేదు.

భూపరిమితి విషయంలో కాంగ్రెస్ నాయకులలో విభిన్నత గోచరించింది. ప్రధానిగోటి వారు యీ సమస్యనుగూర్చి సాకల్యంగా ఆలోచించలేదనేదిగూడా వుపన్యాసాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. భూసంస్కరణలు తీసుకురానిదే అధికోత్పత్తి సాధ్యం కాదనే పండిట్జీ అభిప్రాయంలో మార్పు వచ్చింది. పెద్ద కమతాలలోగూడా అధికోత్పత్తిసాధ్యం కావచ్చునని వారు అంగీకరిస్తున్నారు. కాని సాంఘిక న్యాయము, గ్రామాలలో నూతన చైతన్యము కల్గించుటకు భూమికి తక్కువ పరిమితి నిర్ణయించడం అవసరమని నెహ్రూ వాదం. ఈ దృష్టితో భూమికి గరిష్ట పరిమితి విధిగా నిర్ణయించాలంటారుగాని, యితర ఆదాయాలకుమాత్రం పరిమితి కూడదంటారు. అదీగాక, భూమిని ముక్కలుచేసి, అవి తిరుగా అవధికార్లతోగూడిన సహకార సంఘాలలో కేంద్రీకృతం కావాలంటారు. కేటినిబట్టే ప్రధానిగూడా భూసంస్కరణలనుగూర్చి తీవ్రంగా ఆలోచించడంగాని, చర్చించడంగాని జరగలేదేమోనని భావించవలసి వస్తున్నది.

మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు భూసంస్కరణల సమస్యనుగూర్చి చక్కగా వివరించారు. వారి వాదం ప్రధానికి గూడా నచ్చింది. ప్రస్తుతం రైతాంగంలో నూటికి తొంభైమంది చిన్న రైతులైనా, అధికోత్పత్తికి దోహదకరంగా లేదని సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. అంటే అధికోత్పత్తి కొరకు తక్షణం భూసంస్కరణలు చేయాలనడం పొరపాటని స్పష్టం చేశారన్నమాట. వెంటనే పెద్ద కమతాలను విడగొడితే వుత్పత్తి దెబ్బతింటుందని, కావున దానికంటే ముందు రైతాంగానికి వ్యవసాయ పరికరాలు, మంచి విత్తనాలు, ఎరువులు సరఫరా చేయుటకు సమర్థవంతమైన ఏర్పాట్లు చేయుడం అవసరమన్నారు. కావున అధికోత్పత్తి, భూసంస్కరణలనుగూర్చి కూలంకషంగా ఆలోచించి, చర్చించి, సమగ్రమైన, సుస్పష్టమైన విధానాన్ని నిర్ణయించుటకు ఒక వుపసంఘాన్ని నియమించాలన్న సుబ్రహ్మణ్యంగారి సూచన ప్రధానిగారి ఆమోదం పొందింది. అధికోత్పత్తి కొరకు భూసంస్కరణలనే [illegible] హైదరాబాదు కాంగ్రెస్‌తో పోయింది. ప్రభుత్వ [illegible] అధికోత్పత్తియా లే

వార్తలు-వ్యాఖ్యలు

మిర్జా పదచ్యుతి

పాకిస్తాన్ ప్రెసిడెంటు ఇస్కాండర్ మిర్జా బర్తరఫ్‌తో, పాకిస్తాన్ సైనిక విప్లవం దాదాపు పూర్తయినట్లుగానే భావించవచ్చును. ప్రెసిడెంట్ మిర్జా అధికారాన్నుండి వైదొలగి, సర్వాధికారాలను జనరల్ అయూబ్ ఖాన్‌కు అప్పగించి పెట్టాడన్న, జనరల్ అయూబ్ పాకిస్తాన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం జరిగిందన్న వార్త, ఎవరినీ ఆశ్చర్య పరచలేదు. పాకిస్తాన్ రాజ్యాంగం రద్దయినతర్వాత, ఇస్కాండర్ మిర్జా రాజ్యాధిపతి (అధ్యక్షుడు)గా వుండడం వైపరీత్యం. ఆయన ప్రారంభంలో ఎన్ని ప్రగల్భాలు కొట్టినా, ఆయన సేనానాయకుల చేతుల్లో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారనీ, ఆయన అధికారం కేవలం నామమాత్రావశిష్టమేననీ, రాజకీయజ్ఞులకందరకీ విదితమైన విషయమే. తనంతట తానుగా అధికారాన్నుండి వైదొలగుతున్నానని మిర్జా ప్రకటించుకోవడం, తన్నుతాను మోసంచేసుకోవడమే తప్ప వేరు కాదు. ఆయన బర్తరఫ్ గావింపబడ్డాడనేది వాస్తవం. మిర్జా తాను ఆడిననాటకంలో అపజయం పొందడం గమనార్హం.

నియంత (మిర్జా) పేరుకు నియంతగావుంటూ సైనికదుస్తులు ధరించి, తన స్థానంలో ప్రెసిడెంటుగా పెట్టడం జనరల్ అయూబ్ ఖాన్ కు రుచించకపోగా, వారిని చికాకు పరుస్తుండిన విషయం, విదేశీ పత్రికావిలేకరులతో జరిపిన గోష్ఠిలో జనరల్ అయూబ్ స్పష్టంచేశాడు. అంతేగాకుండా, ఇటీవల తాను తూర్పు పాకిస్తాను సందర్శించినప్పుడు తనకు ప్రజలు నీరాజనాలు పట్టడం, సైనికపాలనను పాక్ ప్రజల సర్వామోదంగా భావించి, మిర్జాను పదభ్రష్టుణ్ణి చేయడానికి అయూబ్ ఖాన్ను ప్రోత్సహించి వుంటుంది. ఏదిఏమైనా మిర్జా బర్తరఫ్ అనివార్యం కాబట్టి దానిని గురించి అంతగా విచారింపబనిలేదు.

పాతపాట

ఇండియాతో స్నేహసౌభ్రాతృత్వాన్ని కోరుతూ, ఆవేశమయంలో, పాకిస్తాన్ ప్రధాన సైనిక పాలనాధికారి జనరల్ అయూబ్ ఖాన్, యిండియాను బెదరించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కాశ్మీరు, కాల్వనీటి తగాదాలవిషయంలో శాంతియుత పరిష్కారం సాధ్యంకానిపక్షంలో, కాంతేతర మార్గాలను అనుసరించవలసి వస్తుందని జనరల్ అయూబ్ ప్రకటించాడు. గత పదేండ్లుగా పాక్ రాజకీయ నాయకులు పాడుతున్న పాతపాటనే, జనరల్ అయూబ్ కూడ పాడడం సమస్యాపరిష్కారానికి దోహదమివ్వదు సరిగదా, వానిని మరింత క్లిష్టంచేస్తుంది. ఇండియావైపు క్రేకత్తి చూపేదానికంటే, జనరల్ అయూబ్ తన స్వగృహాన్ని (పాకిస్తానును) చక్కబెట్టుకోవడం వుచితంగా వుంటుంది. పొరుగు దేశాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం కంటే, పాకిస్తానులో జరగవలసిన పాలనం పట్ల శ్రద్ధవహించడం బాగుంటుంది. కాశ్మీరు విముక్తికంటే, పాకిస్తాన్ విముక్తి ముఖ్యమని గమనించడం అవసరం. పాకిస్తానుతో తనకుగల ప్రధాన సమస్యలను స్నేహపూర్వకంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఇండియా పలుమారు తన వుద్దేశ్యాన్ని ప్రకటించివుంది. అయూబ్ ఖాన్ బెదరింపులు, రెండుదేశాలమధ్య నిర్యుద్ధసంధిని కోరుతున్న ఇండియా సామరస్య దృక్పథం, ఇండియా-పాకిస్తాన్ విధానాలలోని మౌలభేదానికి ప్రతిబింబంగా వుండగలవు.

కేరళ పోలీసుకాల్పులు

కేరళలో జరుగుతున్న పోలీసుకాల్పులు, అందరిదృష్టిని ఆకర్షించకపోవడం విచారకరం. కమ్యూనిస్టుపార్టీ కేరళలో అధికారానికి వచ్చిన గత పద్నాలుగు మాసాలలో మూడుసార్లు పోలీసుకాల్పులు జరగడం గమనించదగిన విషయం. ఈ అన్నికాల్పులూ, కార్మికులపై సాగించినట్టివే. కట్టకడపట మున్నార్‌లో జరిగిన కాల్పులు, అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు సంబంధించిన కాఫీ తేయాకుతోటల కార్మికులమీద సాగించబడినవే. ఇతఃకాలంగా రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ సాగిస్తున్న ప్రచారానికనుగుణ్యంగా, కాంగ్రెసు, ప్ర. సో. పార్టీ మంత్రివర్గాలంటే, కమ్యూనిస్టు మంత్రివర్గం ఎంతలోనూ మంచిదికాదని బాగా రుజువైంది. కమ్యూనిస్టు మంత్రివర్గానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులే ప్రదర్శనం జరపడం వింతేమో! కేరళప్రభుత్వ విజయాలను దేశమంతటా ప్రచారంచేసి, కేరళలో ప్రతిపక్షాల ఎత్తుగడలను బహిర్గతం చేయడానికి దేశంమొత్తంమీద భారత కమ్యూనిస్టుపార్టీ జరిపిన "కేరళవారం", కార్మికులపై పోలీసుకాల్పులతో అంతంగావడంకూడ గమనార్హం. మున్నార్ కాల్పుల సందర్భంలో, కమ్యూనిస్టు ప్రభుత్వం అభ్యుదయపాలనగావడ మెట్లున్నా, శ్రీ యం. యన్. గోవింద నాయర్ అధ్యక్షతగల కేరళ కమ్యూనిస్టుపార్టీలోని అతివాద వర్గానికీ, ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌కు విభేదాలుగలవనీ, విభేదాలేకాదు, నాయకత్వానికి ముఠాపోరాటంకూడ వారిమధ్య జరుగుతున్నదనీ వెల్లడైనది. కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి దీనికంతగా కాదని వాదించినా, లాభంలేకపోతున్నది. కేరళప్రభుత్వం ప్రతిపక్షాల ఎత్తుగడలవల్లకాక, తమపార్టీ అంతరంగిక పోరాటంవల్లనే పతనమైందిలే అంతగా ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

రాజస్థాన్ రాజకీయాలు

రాజస్థాన్ రాజకీయాలు ఆశ్చర్యకరంగా వుంటున్నవి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిత్వానికై కాంగ్రెసుపార్టీ నాయకులమధ్య పోరాటాలుకూడ తమాషా ఆటలవలె వుంటాయి. 1954 సంవత్సరం నుంచీ, యువ కాంగ్రెసు నాయకుడు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాగారు రాజస్థాన్ ముఖ్యమంత్రిగా వుంటున్నారు. 1949-54 మధ్య ఐదేండ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులు-శ్రీ హీరాలాల్ శాస్త్రి, శ్రీ తికారాం పాలివాల్, శ్రీ జయనారాయణ వ్యాస్- రాజస్థాన్‌లో మారిపోయారు. శ్రీ సుఖాడియానుకూడ పదభ్రష్టుణ్ణి చేయడానికి పలుమారు ప్రయత్నాలు జరిగాయి; కాని వాటిన్నిటికీ సుఖాడియా తట్టుకోగలిగాడు. గత సంవత్సరం శ్రీ తికారాంపాలివాల్‌తో పోటీచేసి, 38 ఓట్ల తేడాతో సుఖాడియా గెలుపొందాడు. ఆరునెలలక్రితం, తను ప్రతిపాదించిన అభ్యర్థి శ్రీ ఉపాధ్యాయ వుపనాయకుడుగా 20 ఓట్ల తేడాతో గెలవగలిగేటప్పటికి, తన వ్యతిరేక వర్గంవారికి వుత్సాహం కలిగింది. ఈసారి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా మీద, మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ, మాజీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులతోసహా ఆరుమంది వృద్ధకాంగ్రెసు నాయకులు కలిసి దాడిచేసి, అతనిపై తీవ్రమైన వ్యతిరేకప్రచారం సాగించినా, ప్రయోజనం లేకపోయింది. శ్రీ సుఖాడియాగారే, పార్టీ సమావేశంలో విశ్వాసం పొందారు. రాజస్థాన్‌లో సుఖాడియా తప్ప సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచగలిగిన నాయకుడు

—తరువ 12-వ పేజీలో

భూసంస్కరణలా అనేది చర్చనీయాంశమైనది. కాంగ్రెస్ అధ్యక్షునిచే నియమింపబడిన వుపసంఘం యిటు అధికోత్పత్తి, అటు సాంఘిక న్యాయము చేకూర్చుటలో సమన్వయకరమైన, వాస్తవికతతోకూడిన నూత్న విధానాన్ని రూపొందించవలసి వున్నది. సాంఘిక న్యాయమంటే కేవలం వున్నతస్థితిలో వున్నవారిని దుస్థితికి దిగజార్చడం గాదు. ఇతర వ్యాపంగాలు లేకుండా, కేవలం భూమినే నమ్ముకొని, మంచి అనుభవాన్ని సంపాదించిన రైతాంగం మునుపటి వలెనే గౌరవంగా జీవించే అవకాశముండడం, వ్యవసాయంలో వారి అనుభవం వ్యర్థం గాకుండడంగూడా అవసరమని మా అభిప్రాయం. ఈ వుపసంఘం పీటన్నిటిని సమగ్రంగా పరిశీలించగలదని ఆశిస్తాము.

ఉపసంఘ సభ్యులను నియమించడంలో - ఆచార్య రంగా, మద్రాసు మాజీ ముఖ్యమంత్రి రామస్వామిరెడ్డిగారు బోటి అనుభవజ్ఞులైన వారినిగూడా తీసుకొనివుంటే బాగుండేది. వారు యిదివరలో కుమరప్ప కమిటీ సభ్యులుగా దేశమంతా పర్యటించి, యీ సమస్యను పరిశీలించి వున్నారుగూడా. ఏదైనా రంగా, రామస్వామిరెడ్డి, లాల్ సింగు బోటి అనుభవజ్ఞుల సలహాలనైనా ఈ వుపసంఘం పొందగలదని ఆశిస్తాము.

జమ్మివారి ప్రకటన

ఉత్పత్తికి సంబంధించిన కొన్ని మూలికలను సంపాదించుటలోగల కష్టములటుంచి - ముడిపదార్థాల క్రయం - వుత్పత్తిలో ఖర్చు హెచ్చినందున, మా ఖాతాదారుల కోసం ఎంతో శ్రమకోర్చి యింతవరకు సరఫరా చేస్తుండిన యుద్ధానికిముందు నుంచివున్న వెలకు "లివర్‌క్యూర్" మందును ఇక సరఫరా చేయలేము.

అందువల్ల 1-11-1958 తేది నుండి మందు వెలను కొద్దిగా హెచ్చించవలసి వచ్చింది. హెచ్చించిన వెలల వివరాలు:-

జమ్మి "లివర్‌క్యూర్" అమిశ్రితమాత్రలు (15 రోజులమందు) రూ. 4/-
జమ్మి "లివర్‌క్యూర్" మిశ్రితమాత్రలు (15 రోజులమందు) రూ. 8/-

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు
కేంద్రస్థానం ::: మద్రాసు-4.

ఢిల్లీ, కలకత్తా, పాట్నా, బొంబాయి-4, లక్నో, నాగపూర్, బెంగుళూరుసిటీ, తిరుచూన్నపల్లి, కుంభకోణం, విజయవాడ-2, విజయనగరం పట్టణాలలో కూడ బ్రాంచీలు కలవు.

పల్లెలు

● భారతసేవక సమాజ్ బాలబాలికల శిబిరాలు
● గూడూరు సబ్ కలెక్టరుకు కోటలో వీడ్కోలు

జిల్లా భారత్ సేవక్ సమాజ్ వారి ఆధ్వర్యమున ముత్తుకూరులో పక్షం రోజులపాటు చక్కగా జరిగిన బాలికల శిక్షణశిబిరం 23 తేది ముగిసింది. శిబిర సమాప్తోత్సవసభకు తోటపల్లి గూడూరు బి.డి.ఓ. శ్రీ దస్తగిరి గారు అధ్యక్షతవహించారు. హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ నీలకంఠరావు గారు వుపన్యసిస్తూ, బాలికలు శిక్షణను, సర్వీసులాన్ని అలవరచుకొని, పూర్వము భారత నారీమణులు పొందిన సమున్నతగౌరవాన్ని పొందాలని హితవుగరపారు. ప్రజల్లో నైతికస్థాయి పెంచాలని, తమపిల్లలకు యిలాంటి సాంఘిక శిక్షణ యిప్పించుటకు తల్లిదండ్రులను ప్రోత్సహించాలని వుద్బోధించారు. యస్. ఇ. ఓ. శ్రీ రాజు, విద్యార్థి కాంగ్రెస్ బోటుకు వెంకటేశ్వర్లు విద్యార్థుల బాధ్యతలనుగూర్చి మాట్లాడిరి.

తదనంతరం భరతనాట్యము, దశావతారములు, గురువిందగుమ్మడి, పీలాలా డ్యాన్సు, విచిత్ర వేషధారణలు, సంగీత కార్యక్రమంతో బాలికలు ప్రేక్షకులను రంజింపజేశారు.

కన్వీనరు శ్రీ మహానంద గారు నెల్లూరులో నే మకాంచేసి క్యాంపు విజయానికి ప్రత్యేక శ్రద్ధ వహించడం; శిబిరానికి కాలేజి విద్యార్థినులుగూడా ఎక్కువగా రావడం విశేషం.

* * *

భారత్ సేవక సమాజ్ ఆధ్వర్యమున నే దర్శితాలూకా దొనకొండలో కాలేజి హైస్కూలు విద్యార్థుల శిబిరం 13 రోజులు జరిగింది. శిబిరవాసులు శ్రమదానంతో మట్టి రోడ్డు నిర్మించిరి; హైస్కూలుగదులు బాగు చేసిరి. గుంటూరు, నర్సారావుపేటలనుండి కాలేజి లెక్చరర్లువచ్చి వుపన్యసించిరి. శిక్షణ పొందిన 65 మందిలో 40 మంది కాలేజి విద్యార్థులు గావడం విశేషం. సూరి ఆదినారాయణశర్మ, వెంకట్రామయ్య గారలు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆర్. వి. జవాబ్‌లాలా అహమ్మద్ గారి సహకారం తోడ్పడగినది. —ఓ. వి.

❖ వింతలు – విశేషాలు ❖

మగువరూపంలో మత్స్యం

తూర్పు ఆఫ్రికాలో కెన్యా సముద్ర తీరప్రాంతమైన మొంబాసా పట్టణంలోని జాలరులు, ఒక వింత చేపను పట్టిపెట్టి వున్నారు. ఈ చేప నడుముకు పై భాగం స్త్రీ స్వరూపం, క్రిందిసగం చేపరూపం వుంది. ఇంతకు పూర్వం యిలాంటి చేపలు పట్టారనీ, కాని అవి జీవించలేదని, యీ సారి పట్టబడిన యీ చేప సజీవంగా జాగ్రత్త పరుపబడి వుందట.

దశావతారాల్లోని మత్స్యావతారం అంటే యిదే కాబోలు!

♦ ♦ ♦

ఆవుతల – పాము శరీరం

తూర్పు బోర్నియో పల్లెప్రాంతీయులు, యీమధ్య ఆ దేశంలో ప్రవహించే మహాకానదీ అంతర్భాగ ప్రదేశంలో, ఆవు తల, పాము శరీరము కలిగిన ఒక వింత జీవమును చూచినట్లు, యీ నెల 25 తేదిన జకార్తా పత్రికలు ప్రకటించినవి. సామరిండా పట్టణంనుంచి తేదిన వార్త ప్రకారం, యీ వింతమృగం 85 గజాల పొడవున వుండినదనీ, యిది పలుమారు కనిపిస్తుండినదని తెలుస్తున్నది. ఈ ప్రాంతాన్ని ద్వితీయ సంగ్రామ సమయంలో స్వాధీనం చేసికొనియున్న సందర్భంలో, జపాను సైనికులు పెద్ద తుపాకులతో కాల్చికూడ దానిని చంపలేకపోయారని ఆ పల్లెప్రాంతీయులు చెప్తున్నారట.

♦ ♦ ♦

వింతయైన స్త్రీ సంహారిణి

బొంబాయి సమీపంలోని మస్వాడ్‌లో, యిటీవల ఒక వింతమృగం ముఖ్యంగా స్త్రీలనుమాత్రమే చంపి తిని అదృశ్యమయ్యేదట. ఇది పురుషులను ముట్టుకోదట. చాలమంది వేటగాండ్రు యీ వింత మృగాన్ని గాలించిమూచారనీ, యిది పెద్ద పులిగాని, చిరుతపులికాని కాదని తేలిందట. ఇది ఒక భూతమని నిర్ధారణ అయినది. దీనిని చంపడానికి సైనికదళాలను వుపయోగించవలసి వచ్చిందనీ, అది బహు కష్టంమీద చంపబడిందని తెలుస్తున్నది.

కలియుగ వింతలంటే యివే కాబోలు!



భారత దేశంలోని దక్షిణాది రాష్ట్రాల పల్లెపట్టులలో సర్వసాధారణంగా కనుపించే ఒక దృశ్యం— ధాన్యం తూర్పారబడుతున్న రైతాంగన,

గూడూరు వార్తలు

*** మా విలేకరి ***

మైకా మజ్దూర్ సంఘం

భారతీయ మైకామజ్దూర్ సంఘ మహాజన సభ, యీ నెల 15 తేది శ్రీ యస్. సీతారాం అధ్యక్షతన జరిగింది. మైకా కార్మికులకు ప్రస్తుతమున్న జీతాలను నూటికి 25 వంతులు హెచ్చించాలనీ, 1958–59 సంవత్సరం కోసము మూడు నెలల జీతపుబోనసు ప్రకారం యివ్వాలనీ, సంవత్సరానికి ఒక పక్షంరోజులు జీతాలతో కూడుకున్న శలవు, పండ్రెండు పండుగల శలవులు యివ్వాలనీ – వగయిరా కోర్కెలతో తీర్మానాలు చేయబడినవి. "రోడ్డు యిన్‌స్పెక్టరులు" అని పిలచుటకు ప్రభుత్వం వుత్తరువుజేయాలనీ, జీతనాల పెంపకం వగయిరా కోర్కెలుగల తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి. నెల్లూరులో, రాష్ట్రమహాసభను జరిపించుటకు 7 మందితో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు.

* * *

హైవేస్ మేస్త్రీల సభ

నెల్లూరుజిల్లా హైవేస్ మేస్త్రీల సంఘ మహాసభ, యీ నెల 19 తేదిన గూడూరు మునిసిపల్ మిడిల్‌స్కూలు ఆవరణంలో, శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ శ్యాంకవి వెంకట బాలకృష్ణమూర్తిగారు సభను ప్రారంభిస్తూ, మేస్త్రీల కోర్కెలు న్యాయమైనవని సమర్థిస్తూ, కష్టపడి పనిచేయాలని క్రమశిక్షణతో మెలగాలని ప్రబోధించారు. మేస్త్రీలందరు ఐక్యతతో మెలగి కార్యదీక్షతో కృషిచేసినప్పుడే వారి కోర్కెలు నెరవేరగలవని చెప్పారు. ఎక్కువ సర్వీసుగల మేస్త్రీలను ఖాయంచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సభకు హాజరైన మేస్త్రీలు తమ కష్టాలను వివరించారు.

'రోడ్డు మేస్త్రీలు' అను పేరు తొలగించి

* * *

గ్రంథావిష్కరణం

శ్రీమతి పుంకర మణిరామచంద్రరావుగారు రచించిన "మణిభావములు" అనే గ్రంథావిష్కరణ మహోత్సవం గూడూరు మహిళామండలి యాజమాన్యమున ఫోర్మన్ శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడుగారి అధ్యక్షతన, మహిళామండలి భవనంలో, వైభవోపేతంగా జరిగింది. శ్రీ మనుబోలు రంగారెడ్డిగారు

—కొరవ 9.వ పేజీలో

కోట వార్తలు

హైదరాబాదుకు బదిలీ అయిన గూడూరు సబ్ కలెక్టరు శ్రీ లూథర్ గారికి కోట సేవాసమితి 25 తేది ఘనంగా వీడ్కోలు సన్మానం చేసింది. అల్పాహారవిందు అనంతరం డాక్టరు చిల్లకూరు రాధాకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో నల్లపరెడ్డి సోదరులు, హెడ్మాస్టరు సుందరేశన్, రివిన్యూ అధికార్లు లూథర్ సేవలను ప్రశంసిస్తూ, వరదబాధితులకు వారు చేసిన మహోపకారానికి కృతజ్ఞత తెల్పిరి. లూథరుగారు సమాధానమిస్తూ, గూడూరు–దుగరాజపట్నంరోడ్డు పరిస్థితినిగూర్చి కలెక్టరు గారికి నివేదించగలననిరి.

* * *

కోట సేవాసమితి ఆధ్వర్యమున కోట–ఆత్మకూరు టీముల మధ్య జరిగిన బ్యాడ్‌మింటన్ పోటీలో, కోట టీమే గెలిచింది. గెలిచిన టీముకు డాక్టరు చిల్లకూరు రాధాకృష్ణారెడ్డి, ఓడిన టీముకు డాక్టరు చిల్లకూరు లక్ష్మీనరసారెడ్డిగారలు నాయకత్వం వహించారు.

* * *

అయిదేళ్ళు అమెరికాలో వున్నతాధ్యాయనం చేసి స్వదేశానికి శుభాగమనంచేసిన డాక్టర్ శివయ్య, వారి ధర్మపత్ని డాక్టరు నాగమణి గార్లకు 26 తేది సెనటిపింపు జరిగింది. శివయ్య దంపతులను పలువురు పక్షాలు అభినందించగా, వారు తమ అమెరికా అనుభవాలను వివరించారు. అమెరికానుగూర్చి వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రాత్రి డాక్టరు రాధాకృష్ణారెడ్డిగారు యీ దంపతు

—కొరవ 9.వ పేజీలో

ఫోర్డుసన్ మేజరు - డీజల్

(ఫోర్డు మోటారుకంపెనీ, DAGENHAM వారి తయారు)

ఖర్చులలో పొదుపరితనము - పనిలో శక్తిసామర్థ్యము

ప్రపంచ విదితము

ఫోర్డుసన్ సేద్యము రైతుకు మేలునిచ్చును - యిదిసేద్యములో అమోఘముగా పని చేయగలదు.

Authorized Dealers:-

యం. పెంచలయ్యాశెట్టి అండ్ బ్రదర్సు

సంతపేట — నెల్లూరు

వెల్ఫేరు వలుబ్లేట్లు

విమర్శకుడు

రెండు హత్యలు
ఒక హత్యాప్రయత్నం

అనుమాన్పూరం పరిసరాలలో యీ హత్యలు గురించి వ్యాపించి పోయినవి. వెల్ఫేరు గురించి వ్యాపించి పోయినవి. వెల్ఫేరు గురించి వ్యాపించి పోయినవి. వెల్ఫేర

★ శివారెడ్డి పద్యాలు ★

ఆడదొరతనం (కాలేజి సమ్మె)

ఓ వ్యాగెస్టు గాంగి కాలేజి కుర్రోళ్ళ్ని
రెచ్చగొట్టి పెద్ద రచ్చచేసి
పిల్లోళ్ళ పైన పెట్రోలుబోసింది
ఆంటి ఏ. సి. గ్రూపు ఆడనులాది.

పోలీసోళు కొంత లాలూచిపడ్డారు
సానుభూతిపరులు సాధికార్లు
అందువలనవారు ఆడింది ఆటైంది
నీళ్లునములుతాడు నీల్లమయ్య!

కూడగట్టుకొని గూండాల్ని, రౌడీల్ని
మాయమాట్లుచెప్పి మచ్చుజల్లి
సమ్మె పేర కుట్రసాగించి కాలేజి
గౌరవమ్ము మంట గలిపినారు.

కాలేజి పెత్తనానికి
చాలాపోరాడినారు సాగరపికల్
కీలాబలము ఏమి
చాలాచూచాము మాస్కా గారడిలంతే.

నిప్పుబెట్టవచ్చు, నీరాతిచేసంగ
తిట్టవచ్చు, వలుగుబెట్టవచ్చు,
ఆపవచ్చు రైళ్లు, దోపిళ్లుచెయ్యొచ్చు
ఆడదొరతనమ్ము అడిగెడవరు?

మరుపూరు పెళ్లి

మరుపూరు చిట్టిసోదరి
పరిణయమటచూచి పెళ్లిపత్రిక తిలకాయ్
దిరిగింది, ఆదివారము
చలుసిందట యెల్లరొచ్చి సెయిముంచండీ!

పోపు అస్తమయం

పుట్టుబ్రహ్మచారి, పుణ్యచారిత్రుండు
శాంతిదూత నీతిశాస్త్రవేత్త
ప్రేమమూర్తి స్వర్గధామమ్ము జేరాడు
పోపు! పరిభువు చిన్నబాపుబూచె.

అస్రుకణములరాల్చె ఐరోపఖండమ్ము!
పాడుబడియె రోము పట్టణమ్ము!
అంతరించిపోయె శాంతిసామ్రాజ్యమ్ము
ఆ తపస్వి 'పోపు' అస్తమింప!

దానధర్మముల్లో తనచెయ్యి ముందంట
ధీరులంట దేవకారులంట
స్వార్థరహితులంట సచ్ఛీలు రోమన్ల
కథలువింటె గుండె కదలిపోద్ది.

ఆత్మకూరు అభ్యర్థి

పచ్చికాంగ్రెసోళ్లు పార్టీకున్న సీక్రెటు
తెలిసినోళ్లు బుద్ధి గలిగినోళ్లు
ఆత్మకూరుప్రజలు అన్యజ్జీగెలిపించి
మాటబడరు నిజము మనకుదెలుసు.

ఆనం సంజీవిరెడ్డీ!
ఏనాడో చెప్పినాను ఏనుండాలే
పైనాన్నుకు నిలబడమని
కానీ నాంజేస నెయ్యి కాగితంరెస్తా.

హరిజనబాలికా హాస్టలు

పెళ్లిచెప్పినాను ఆల్లాడి అన్నపూ
ర్ణమ్మ గరల్సుహాస్టు వయసమాలకు
సిందూరాబ్బి పువ్వు పందిట్ల బ్రోటన్న,
ఎంతసొంటిపిల్ల తెన్నగదులు!

తలకాయ బట్టగదతరి
పిలకాయొకుంటె తల్లి! పిచ్చెత్తుండ
కలహాలకంప, బ్రతిది
అలవాటైపోతె కష్టమనిపించదులే.

—

హైదరాబాద్ కాంగ్రెస్

(3 పేజీ తరువాయి)

ప్రభుత్వం వితక్షణా విధానం అవలంబిస్తున్న దనీ, ఆ తీర్మానంలో వ్యక్తం చేయబడింది. ఈ తీర్మానంపై తీవ్రంగా చర్చ జరిగింది. బల్వంతరాయ్ మెహతా తీర్మానమును ప్రవేశ పెట్టారు. కేరళ కాంగ్రెసు నాయకుడు శ్రీ పి. టి. చాకో, పానంపల్లి గోవిందమీనన్, కేరళలో జరుగుతున్న వ్యవహారాలను పూస గ్రుచ్చినట్లుగా వివరించారు. కేంద్రప్రభుత్వం తగుచర్య గైకొనాలని కోరారు. శ్రీ యస్. నిజలింగప్ప తీర్మానాన్ని బలపరుస్తూ, కేరళ పరిస్థితిని అలా చూస్తూ వూరుకోరాదన్నారు. చర్చకు బల్వంతరాయ్ మెహతా సమాధానమిస్తూ, కేంద్రప్రభుత్వాన్ని యీ విధంగా జేయమని ఆదేశించడం తగదన్న పిమ్మట, సెప్టెంబరు 14 తేదీ తీర్మానమే ఆమోదించబడింది.

అధికాహారోత్పత్తి

26 తేదీన, తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి వ్యవసాయోత్పత్తిని రెట్టింపు జేయాలని, కాంగ్రెసు సంస్థలో అధ్యక్ష, కార్యదర్శి పదవుల్ని కాంగ్రెసు సభ్యుడెవడూ ఒక టరమ్‌కంటే ఎక్కువగా అంటిపెట్టుకొని వుండరాదని కోరే రెండు తీర్మానాలును ఏ. ఐ. సి. సి, సుదీర్ఘ చర్చల అనంతరం ఆమోదించింది. ఏ. ఐ. సి. సి. జేసిన తీర్మానాలలోకల్లా, వ్యవసాయోత్పత్తిని రెట్టింపు జేయాలన్న తీర్మానాన్ని చాల ప్రాముఖ్యమైనదిగా కాంగ్రెసు అగ్రనాయకులు భావిస్తున్నారు. ఆహారంలో స్వయంసమృద్ధిని సాధించడమేగాక, వ్యవసాయోత్పత్తుల విధానాలను పునరుద్ఘాటన జేయడం, ఆ తీర్మానముయొక్క ప్రధాన ఆశయం.

గరిష్ట పరిమితిసమస్య వాయిదా

వ్యవసాయోత్పత్తికి సంబంధించిన అధికార తీర్మానాన్ని, భూసంస్కరణలతోసహా వ్యవసాయానికి సంబంధించిన అన్ని సమస్యలను సమగ్రంగా పరిశీలించడానికి, 15 మందికి మించని సభ్యులతో కూడిన కమిటీని నియమించాలనే మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం ప్రతిపాదించిన సవరణను ఏ.ఐ.సి.సి. ఆమోదించింది. శ్రీ సుబ్రహ్మణ్యం తీర్మానాన్ని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్, మహావీర్‌త్యాగి ప్రభృతులు బలపరచడంతో, భూసంస్కరణలనుగురించి విధిగా తీర్మానాన్ని ప్రతిపాదించాలనే నిర్ణయం హఠాత్తుగా మారిపోయింది. ఇష్టాగోష్టి చర్చల సందర్భంలో వివిధరాష్ట్రాలలో భూసంస్కరణలు మార్చి నెలాఖరుకు పూర్తిజేయాలనే సూచన గట్టిగా జరిగింది. ఈ సమస్యను నాగపూర్ మహాసభవరకు వాయిదా జేయాలనే నిర్ణయానికి కాంగ్రెసు హైకమాండు వచ్చింది.

అధికార తీర్మానాన్ని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ ప్రతిపాదించారు. దీనికి, రైతుల పంటలకు న్యాయమైన ధరలకు గ్యారంటీ ఇవ్వాలని శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా, ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ప్లానింగు మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రతిపాదించిన రెండు సవరణలు వుపసంహరించుకోబడ్డాయి. తీర్మానాన్ని బలపరుస్తూ, శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం రైతాంగ సమస్యలను నిర్లక్ష్యం జేస్తున్నదని విమర్శించారు. శ్రీ మహావీర్ త్యాగి, ఆహారధాన్యాల వుత్పత్తిని నూటికి నూరుపాళ్లు పెంచాలంటే సాధ్యంకాని విషయమనీ, ఇలా యీ లక్ష్యాన్ని సాధించకే ఎప్పుడు తామ పదవులనుంచి వైదొలగగలమనే వాగ్దానాన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులనుండి పొందాలని వాదించారు. భూకమతాలకు పరిమితులవల్ల, ఉత్పత్తి తగ్గిపోగలదని చెప్పారు. ఆహారసమస్యా పరిష్కారంలో, ప్రజలలో చీలికలు తెచ్చి ఆందోళనను రెచ్చగొట్టే పార్టీలతో మనం దేనికి సహకరించాలని శ్రీ అల్గు రాయ్‌శాస్త్రీ (యు. పి.) ప్రశ్నించారు. జమీందార్లను, రాజాలను తొలగించిన పిమ్మట భూస్వాములనుకూడ తొలగించకుండా వుండడంలో అర్థంలేదని శ్రీ అబ్దుల్‌గని విమర్శించారు.

కాంగ్రెసు పునరుజ్జీవనం

తర్వాత మూడున్నర గంటల తీవ్ర విమర్శలతో కూడిన చర్చల అనంతరం, కాంగ్రెసు సంఘనిర్మాణ సమస్యలకు సంబంధించి పండిట్ గోవిందవల్లభ్‌పంత్ ప్రతిపాదించిన అధికారతీర్మానం ఆమోదించబడింది. స్వప్రయోజనాలను దృష్టిలోవుంచుకొని వ్యక్తిగతంగా వ్యవహరించరాదని శ్రీ పంత్ కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తిజేశారు. తీర్మానంపై మాట్లాడుతూ కాంగ్రెసుసంస్థలో వ్యక్తిగతమైన విభేదాలగురించి, స్వప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని గ్రూపులను కూడగట్టుకొనడంగురించి కాంగ్రెసువాదులకు శ్రీ నెహ్రూకూడ తీవ్రహెచ్చరిక జేశారు. అట్టిస్థాయికిగనక కాంగ్రెసుసంస్థ దిగజారిపోయినపక్షంలో, యీ స్థానాన్ని యితరులు పొందుతారని నిష్కర్షగాచెప్పారు. అన్నిస్థాయిలలో సంస్థలో బాధ్యతగల వ్యక్తులను చేర్చడమే యీ తీర్మానలక్ష్యం.

తర్వాత రెండున్నర గంటలసేపు తృతీయ పంచవర్ష ప్రణాళిక అవకాశాలు, దాని సాంఘిక ఆర్థికలక్ష్యాలు గురించి, రహస్య సమావేశంలో చర్చించబడింది. అందుకు శ్రీ శ్యామనందన్ మిశ్రా (బీహార్) ప్రభృతులతో కూడిన కమిటీని నియమించాలన్న అనధికార తీర్మానం ఆమోదించబడింది.

వెనుకబడిన తరగతులు, బ్యాంకుల జాతీయకరణం, స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం వగయిరాలకు సంబంధించి సభ్యులు ప్రతిపాదించిన అనధికార తీర్మానాలు, అధ్యక్షులు శ్రీ ధేబర్ హామీపై విరమించుకోబడినవి.

ధేబర్ పదవీవిరమణ ప్రయత్నం:
శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

ఏవ్యక్తీ కాంగ్రెసులో ఏపెద్దపదవినీ, వరుసగా రెండుదఫాలు పొందరాదనే క్రొత్త కాంగ్రెసు నిబంధనను ముందు తనతో వెంటనే వర్తింపజేసుకోవాలని, కాంగ్రెసు అధ్యక్ష పదవినుంచి తాను విరమించుకోదలుచుకున్నట్లు శ్రీ ధేబర్ ప్రకటించగా, నాగపూరులో కాంగ్రెసుమహాసభ జరిగేవరకు అధ్యక్షపదవి నుంచి విరమించవలదని నెహ్రూ మరికొందరు విజ్ఞప్తిజేశారు. ధేబర్ పదవీవిరమణప్రయత్నం ప్రస్తుతానికి మానుకున్నారు.

సముచిత నిర్ణయాలు

హైదరాబాదు ఏ.ఐ.సి.సి. సమావేశం దేశానికి క్రొత్తసందేశాన్ని యివ్వకపోయినా, ఆ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెసు నాయకులు ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టిని సారించి, వ్యవసాయోత్పత్తులకు, భూకమతాల పరిమితులకు, కాంగ్రెసు పునర్నిర్మాణానికి సంబంధించి సముచిత నిర్ణయాలు జేయడం, కాంగ్రెసుకేగాక, మొత్తం దేశానికి శుభావహమనక తప్పదు.

—పరిశీలకుడు.

—

ఇదీ లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

(4) ప్రజాస్వామిక సోషలిజంలో కమ్యూనిస్టుపార్టీకి విశ్వాసంగల సంగతి తనకు తెలియదు గనక దానినిగూర్చి తాను ఆపార్టీల కలయిక సందర్భంలో ఏమీ చెప్పదంలేదు. (5) దేశాన్ని ఆవరించిన తమోరాశినీ, నిరుత్సాహాన్ని తొలగించడానికి మార్గాంతరం కానరాదు. (6) ప్రభుత్వప్రోత్సాహం, అర్థబలాన్నీ, అంగబలాన్నీ సద్వినియోగంజేసి అనుభవజ్ఞులమంది స్వచ్ఛంద సేవకులను వెన్నంటనే సిద్ధపరచడానికి పూనుకోవలెను.

జయప్రకాశ్ తలపెట్టిన ఈ నూతన వుద్యమము ప్రశంసనీయమైనది. ప్రభుత్వం, పార్టీ, నెహ్రూ, వినోబా, జయప్రకాశ్- యివన్నీ దేశాభ్యుదయానికి సాధనములు. వృద్ధయా వర్ధతే విద్యా అనే నానుడిప్రకారము రాజకీయ పక్షములను నిర్మించి నడిపినాము; దాని పరిణామము 'నానాటికితీసికట్టు నాగంభొట్లు' అయినది. అందువలన సహకరించి పార్టీలు పనిజేయడం వుత్తమమని కొంతకాలంగా వినోబాజీ దేశానికి ప్రబోధిస్తూ వస్తున్నాడు; తానొక ప్రయోగంజేసి చూపినాడు.

దానిని విశాలవ్యాప్తంజేసి, ఒక జనశక్తినేగాక ప్రభుశక్తినికూడా కలిపి కృషిజేయవలెనని జయప్రకాశ్ వుద్యమించెను.

కేవలం వర్గదృష్టితో పైనుంచిగానీ, క్రిందనుంచిగానీ సమస్యలను పరిశీలించేవారు యీ వుద్యమాన్ని మెచ్చలేరు. జాతీయదృక్పథం, మానవ దృక్పథం గలవారు దీనినిగూర్చి సద్భావంతో ఆలోచించగలరు.

◆ ◆ ◆

చంద్రమండలానికి రష్యన్లుకూడా ఒక రాకెటును పంపుతారట. ఎందుకు శంకరు. ఆదేం బ్రహ్మవిద్యా? విమానం సిద్ధమైనపుడే అంతర్మండల యాత్రకు ఆధారం కలిగిందనుకోండి.

బాహ్యప్రపంచాన్ని జయించడం మానవునికి ప్రథమంలో అమితకఠినంగా వుండెను. ఇప్పుడది మహాసులభమై పోయింది. అంతర్ముఖులై, తనలోపలి ప్రపంచాన్ని కన్గొనడంలోనూ మనపూర్వులు యోగులై అశేషవిజయాలు సాధించారు. త్రికాలవేదులు కాగల మర్మాలను తెలుసుకున్నారు.

అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః- అదీమాట. వేదులో కానికి రెండూ సమానంగా అవసరమైనవి. వెలుపలి ప్రపంచాన్ని తెలుసుకోవడం, లోపలి ప్రపంచాన్ని తెలుసుకోవడం-అనగా నిగ్రహంతో కార్యకలాపాలు నడుపుకోవడం కర్తవ్యం.

◆ ◆ ◆

అణుబాంబు—హైడ్రోజన్ బాంబులు నాటికి విరుగుడుగా పరిణమించినవి. మరొక్కడ ప్రేల్చినా తెలిసిపోతుంది. తనిఖీచేయవచ్చును. అదిగాక, వీటిని ప్రయోగించడానికి ఎవరికీ యిష్టంలేదు.

అందువల్ల, ఎట్లయినా ఈ బాంబుల పాటవ పరీక్షలను ఆపుచేయించే మార్గం దొరుకుతుందని ఆశించవచ్చును.

◆ ◆ ◆

లైబరీ నుంచీ లోర్డ్సునుంచీ విదేశీ సేవలు తరలక తప్పడంలేదు. క్యామాయ్—మత్స్యా—ఫార్మోసా గొడవ మళ్లీ విషమించకూడదనే లోపాయకారిగా వుభయపక్షాలు నిశ్చయించుకున్నవి గాని ప్రతిష్టకొరకు గంభీరమైన ప్రకటనలు కాకమానవుగదా!

—

సంతానంలో తప్ప సర్వత్రా ఉత్పత్తి పెరగాలె

గూడూరు సభలో డాక్టర్ గోపాలరెడ్డి

ఈ నెల 21 తేది సాయంత్రం కేంద్రి రెవిన్యూ, పౌరవ్యయశాఖామంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు, పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి సమేతంగా, గూడూరు విచ్చేశారు. రహదారి బంగళావద్ద మునిసిపల్ ఛేర్మన్ శ్రీ వనుపులేటి సిద్దయ్యనాయుడు, శ్రీ మనుబోలు రంగారెడ్డిగారలు, మంత్రిగారిని పుష్పమాలాలంకృతుల చేసి, ఘనంగా స్వాగతమిచ్చారు. గోపాలరెడ్డిగారు అక్కడ చేరిన పురప్రముఖులను పరామర్శించి, కాలేజీస్థాపన విషయం ఏమైనదని విచారించారు.

బహిరంగసభ

తర్వాత డాక్టరు గోపాలరెడ్డిగారు నాటి సాయంత్రం, గూడూరుపట్టణ కాంగ్రెసు యాజమాన్యాన సరస్వతీ టాకీసు హాలులో ఏర్పాటుచేయబడిన బహిరంగసభలో దేశ రాజకీయాలను గురించి ఉపన్యసించారు. ఛేర్మన్ శ్రీ వనుపులేటి సిద్దయ్యనాయుడుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు మంత్రిగారికి పూలమాల వేశారు.

సభాధ్యక్షులు శ్రీ సిద్దయ్యనాయుడుగారు గత 20 సంవత్సరాలుగా శ్రీ గోపాలరెడ్డిగారు పలు రంగాలలో పలు హోదాలతో చేసిన సేవలను, వారు ఆర్జించిన ఖ్యాతిని వివరిస్తూ, వారు గూడూరు విచ్చేసి, యీ సభలో ప్రసంగించడం, గూడూరు పౌరులకు మహదవకాశమన్నారు. డా. గోపాలరెడ్డిగారిని ప్రజలకు అమూల్య సందేశాన్ని అందచేయవలసినదిగా కోరారు.

డాక్టర్ గోపాలరెడ్డిగారు మాట్లాడుచూ, గత అరుమాసాలుగా తాను కేంద్రమంత్రిగా వుంటూ, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళి ఆ కేకముందిని కలసికొని అన్నిరంగాలలో జరుగుచున్న అభివృద్ధినిజూచి ఆనందించడం, భారత ఆర్థికవ్యవస్థను ఆవగాహన చేసుకోవడం జరుగుతున్నదనిచెప్పారు. ఆహార సమస్యకు సంబంధించి గొంత నిరాశమినహా, మిగతా అన్ని రంగాలలోను, కొన్ని చిన్న లోటుపాట్లు వున్నప్పటికీ, విజయము సాధిస్తూ వుండడం మనకు గర్వకారణమన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రపంచ బ్యాంకు సమావేశాలను ప్రస్తావిస్తూ, విదేశ ఆర్థిక ప్రవీణులు మన దేశాభ్యుదయమును గురించి చేసినప్రశంసలను జ్ఞప్తికితెచ్చారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అట్టేలమేరకు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో విజయం సాధించగలిగితే మన భవిష్యత్తుకు ఏలాంటి చలనముండదని వక్కాణించారు.

తర్వాత దేశంలోని ఆహార సంక్షోభమును ప్రస్తావిస్తూ, 1951 లో రష్యాతో అమెరికా ఫొండ్ కిర్యాయి తయారుచేయాలి రు. 20కోట్లమేర చేయుచుంటున్న ఆహారధాన్యములు రీడు రు. 500 కోట్లకు మించినా చాలదంటేదనీ, కొన్నికోట్ల రూపాయల పెడలవానా చాల్లేపుతున్నదని అందువల్ల విదేశ మారకపు చెలామణీలో లోటు ఏర్పడుతున్నదనీ, యిది ఆర్థిక సంక్షోభానికి దారితీస్తున్నదన్నారు.

ఈ సమయంలో భారత ప్రభుత్వానికి విశేషంగా ఆర్థిక సహాయం అందజేస్తున్న అమెరికా, పశ్చిమ జర్మనీ, జపాను ప్రభుత్వాలను శ్రీ గోపాలరెడ్డిగారు ప్రశంసించారు. పరిస్థితులిట్లా ఎల్లకాలం జరగదానికి వీల్లేదనీ, ముందు ఆహారసమస్యను పరిష్కరించుకోవాలని, అందుకు ప్రజలు కష్టించి వ్యవసాయ ఉత్పత్తిని ఇనుమడింపజేయాలని ఉద్బోధించారు. తీయపండరు పెరగాలంటే, ఉత్పత్తి ఉత్పత్తి గూడ విశేషంగా పెరగాలన్నారు. సంతానోత్పత్తి తప్ప మిగతా అన్ని విషయాలలోను ఉత్పత్తి పెరిగితే తప్ప గత్యంతరం లేదన్నారు. దేశాభిమానంతో, జాతీయగౌరవాన్ని కాపాడుకుంటూ, దేశలాభం, దేశసౌభాగ్యాన్ని పెంపొందించుకోవాలని; అందరూ తిరిగి దీక్షతో వారి వారి వృత్తులలో అప్రమత్తులై, శాస్త్ర కృషిచేసి సంపాదించాలని పురోద్బోధించారు.

ఇటీవల తాను, ఇండియా మొంచెప్పరు అని చెప్పుకోదగిన, పంజాబు రాష్ట్రంలోని లూధియానా పట్టణాన్ని సందర్శించి, చిన్న చిన్న పరిశ్రమలు, కుటీరపరిశ్రమలు విశేషంగా అభివృద్ధిగాంచడం చూచానని, అట్లాగే బొంబాయిలో చేనేతవస్త్రాల మార్కెట్ సొసైటీని సందర్శించానని, వాటినిచూచి గర్వపడినాననీ డాక్టర్ గోపాలరెడ్డిగారు చెప్పారు. ఈనాడు దేశంలో వివిధ ప్రాంతాలలో నిర్మాణమగుచున్న ప్రాజెక్టులను, పరిశ్రమలను కండ్లారాచూచి ఆనందించవలసిన అవసరం ఎంతైనావుందనీ, వాటినిదర్శించడం, కాశీ, రామేశ్వరం తీర్థయాత్రవంటిదేనన్నారు.

శ్రీ సిద్దయ్యనాయుడుగారి వందనసమర్పణంతో సభజయప్రదంగా ముగిసింది.

— మా. గూ. వి.

గూడూరు వార్తలు

(5-వ పేజీ కొరవ)

గ్రంథావిష్కరణం గావించారు.

శ్రీ రంగారెడ్డిగారు, గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ సరస్వతి,"సీసమునియెడు పరికించుచీర" గట్టినట్లుగా, "ఆటవెలది" అను రవికను తొడిగినట్లుగా కవయిత్రి తెప్పడం మనోహరంగా వుండనీ, కవిత్వ వింతకోరంగా వర్ణిస్తూ పేరుకెప్పిన పద్యములు హృదయంగమంగా వున్నవనీ, "అనురక్తి—విరక్తుల"లో ఈమె సార్వభౌమత్వం వాంఛిస్తూ తెప్పిన పద్యాలు పఠితులకు అనురక్తి—విరక్తులను కలిగిస్తున్నాయనీ, కవిత్వం పరిశంగా వుండనీ, ఈమె పెల్ల, ముద్దుకళని, తిరిగొండ వెంకమ్మ, రంగాజమ్మ వంటి ఆంధ్ర కవయిత్రుల కోవలో చేరదగినదని తన విశ్వాసమని, యీ కావ్యం విద్వత్కవులు శ్రీ కాండూరు కృష్ణమాచార్యుల వారికి అంకితం కావడం ముదావహమని తెల్పారు.

డా. రామచంద్రరావు, మణెమ్మ దంపతులు ఆశీర్వదించారు. పెమ్మట మునిప్తి కొండమాచార్యులుగారు ఈ కావ్యాన్ని గానంచేస్తూ, మణెమ్మ గారి కవిత నిర్దుష్టమై రమణీయమై రసవ సంపూర్ణమై వుందన్నారు. తర్వాత జయచంద్రశాస్త్రిగారు మాట్లాడుతూ, స్త్రీహృత్యమునలో ముగిసి తేలుతూ, తెనుగులా తెను కావ్యకూపముగు యీ తొమ్మిదవ పంతొన్నాని కవిత్వ తీరైనందన్నారు. ఈ పుణ్యవతి బహుముఖ ప్రజ్ఞ కలిగి ముమ్ముందు పెద్దకావ్యాలు వ్రాయగలదనే ఆశాభావం వ్యక్తపరిచారు. శ్రీ కాండూరు కృష్ణమాచార్యులవారు పూర్ణకార్థకంలో యీ రమణీయ కవితాకన్యను పొందడం వారి అదృష్టవిశేషం అని ఘనంగా కీర్తించారు.

తర్వాత గ్రంథకర్త మణెమ్మ, యీ కావ్యాన్ని తన కవితాగురువు శ్రీ కాండూరు కృష్ణమాచార్యులకు సమర్పించారు. కావ్యంతోపాటు పండ్లపూలబుట్ట, వస్త్ర, చందన, కర్పూర, తాంబూల, పరిమళద్రవ్యములుకూడ సమర్పించబడ్డాయి. ఆచార్యులవారు సమ్మానమందుకుంటూ, యీ కావ్యాంకితం తనకు మహదాగ్యమనీ, నవనవోన్మేషమైన హృదయంగమ కవనంతో శ్రీమతి మణెఅమ్మ ముమ్ముందు పెద్దకావ్యాలు వ్రాయాలని మన సార వాంఛిస్తున్నానన్నారు.

ఈ సందర్భంలో, విద్యార్థులు "కృష్ణాజున సంవాద" రూపకమైన గీతాపట్టమును, సంస్కృత భావాలు ప్రదర్శించారు. శ్రీమతి మణెఅమ్మగారు భరించిన దేవతాపటములను అధ్యక్షులు శ్రీ సిద్దయ్యనాయుడు గారు పౌరసభలకు బహూకరించారు.

కార్యదర్శిని శ్రీమతి కారదాంబగారి వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

* * *

శిలాసంప్రోక్షణ

గూడూరు కట్టణంలోని వాలాయనంద పురం (సెహార్సర్) లో పెద్దబీడ దక్షిణపు పార్శ్వమున వెలసియున్న "మహాలక్ష్మీ" దేవమాను మూలమున ఒక గన్న ఆరుగు నిర్మించి పూర్వమున్న శిలను అరుగుపై అమర్చిన సందర్భంలో సంప్రోక్షణ, యీ నెల 22 తేది శాస్త్రోక్తంగా జరిగింది.

* * *

విద్యా పరిశీలనసంఘం

సెకండరీ విద్యాప్రమాణ, నియమాల తీరును పరిశీలించవలసినదిగా ప్రభుత్వం నియమించిన త్రిసభ్య సభ్యులు శ్రీయుతులు డాక్టరు, వి. యల్. నారాయణ, వి. రంగారావు నాయుడు, అంగోనిరెడ్డి యం. యల్. ఏ. గారలు యీ నెల 6 తేది గూడూరు విచ్చేసి, స్థానిక వున్నత పాఠశాలలను సందర్శించి ప్రధానోపాధ్యాయులతో సంప్రతించారు. కొన్ని తరగతులకు వెళ్ళి కొందరు విద్యార్థినీ, విద్యార్థులను కలుసుకొని ప్రశ్నలువేశారు. వారి ప్రశ్నలకు ఎవరూ సరైనసమాధానాలు చెప్పలేకపోయారు. తర్వాత యీ బృందము ఆతోకే బయలుదేరి, నాయుడుపేట, సూళ్లూరుపేట హైస్కూళ్లనుకూడ దర్శించి, విచారణ సాగించారని తెలుస్తున్నది.

★★ పల్లెలు ★★

(4-వ పేజీ కొరవ)

లకు విందుచేసిరి. — ఓ. వి.

* * *

అలగానిపాడు ఉపన్యాసాలు

గీతాభక్త సంఘం ఆధ్వర్యాన, దీపావళి త్రయ ప్రజాపంక్తి న కార్యక్రమ సందర్భంలో, రామకృష్ణ పరమహంస పుణ్యతీర్థములనుగూర్చి గంభీరంగా, విపులాకారంగా ఉపన్యాసములు సాగినవి. శ్రీయుతులు వి. శంకరరెడ్డి, బెజవాడ ఆదిశేషారెడ్డి, యీమాలెల ఆదిశేషారెడ్డి, వి. వాలారెడ్డి ప్రభృతులు యీ ఉపన్యాసాలలో పాల్గొన్నారు. ప్రొఫెసరు శ్రీ జి. వి. సరసింహశాస్త్రిగారు యువకులలో ప్రతిసాయంకాలం అధ్యాత్మిక విషయాలపై నామకృష్ణుని అభిజ్ఞ యాలను శోధి గ హృదయాలు ఆకర్షించు నట్లు వివరించిరి. — ఓక భక్తుడు

ప్రింటింగు
బైండింగు ★
పనులకు
జనహితా రైతు ప్రెస్

* * *

ఉలవపాడు హెస్కూలు

4 తేది, ఆ యిద్దరు ఉపాధ్యాయులమధ్య ప్రారంభమైన వాగ్యుద్ధం, చేతులు చేతుల్లో వరకు పోయిందట. ఛీ! ఛీ!! వారికీ లోకం వద్దిపోతుందండి! విద్యార్థులలో సత్ప్రవర్తనను, క్రమశిక్షణను కల్గించవలసిన పవిత్ర అధ్యాపకవృత్తి యింతపతనం కావడం విచారకరం. విద్యాశాఖాధికారులు దీనిని విచారించి కఠినంగా వ్యవహరించవడం అవసరం. — ఓక సాక్షి.

* * *

లింగసముద్రం పోస్టు

మా గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసు పెట్టి, ఎంతో ఉపకారం చేశారు — గూడూరు యిన్‌స్పెక్టరు శ్రీ కూపాల రావు గారు. పోస్టల్ శాఖకు మా కృతజ్ఞత.

— వి. కృష్ణయ్యనాయుడు

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

వృష్టి

నవంబరు 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11 తేదిలు చాంద్రమానవృష్టియోగములు.

విశాఖ కార్తె

నవంబరు 6 తేది గురువారం పగ. 7-50 ని లకు విశాఖ కార్తె ప్రవేశం. అర్ధజలరాశి, అతివృష్టి.

నవంబరు తిథులు

1 శని	పంచమి	రా	2-30 గం. వ.	
2 ఆది	షష్టి	రా	3- 8 గం. వ.	
3 సోమ	సప్తమి	రా	2-57 గం. వ.	
4 మంగళ	అష్టమి	రా	2-20 గం. వ.	
5 బుధ	నవమి	రా	1-13 గం. వ.	
6 గురు	దశమి	రా	11-40 గం. వ.	
7 శుక్ర	ఏకాదశి	రా	9-42 గం. వ.	

కావలి సబు కోర్టులో

E. P. 71 of 58. S. C. 71 of 59.

తిరుమలశెట్టి వెంకమ్మ — వాది.

కోసం వెంకటనారాయణ — ప్రతివాది.

యీ కేసులో ప్రతివాదికి సేలంకోటీసులు గాను 13.11.58 తేదీ వాయిదా వేయబడి యున్నది. కావున ప్రతివాది పవరునాయకారాదం తనుకు 11 గంటలకు హైకోర్టు కాలకు తనకు ఆ పత్రములున్న తెలుపుకోవలెను.

—యం. కృష్ణమూర్తి, ప్లీడర్.

జనతా బుక్ స్టాల్
గూడూరు

చిత్రజగత్

— శ్రీకంఠి —

యన్. ఏ. టి. వారి చిత్రానికి ప్రారంభోత్సవం

ఈ నెల 21 తేదీ "సీతారామ కళ్యాణం" తెలుగు చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు. నిర్మాత శ్రీ త్రివిక్రమరావుగారు అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ సందర్భంలో సినిమా ప్రముఖులు శ్రీ నాగిరెడ్డి, చక్రపాణి, బి. యన్. రెడ్డి, అంజలీదేవి, యన్.టి. రామారావు ప్రభృతులు అనేకమంది పాల్గొన్నారు. అనంతరం పూజకు సంబంధించిన పాటలు, ఘంటసాల వెంకటేశ్వరరావు గారిచే పాడించి రికార్డుచేశారు. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, టి. వి. రాజు.

సినీతార గిరిజ గృహప్రవేశం

సినీతార గిరిజ చాలకాలంగా ఫిలిం పరిశ్రమలో కృషిచేసి తను అద్దెకు వుంటున్న గృహాన్ని కొన్నది. ఈ నెల 21వ తేది గృహప్రవేశ మహోత్సవం చాలా ఘనంగా జరిగింది. ఈ సందర్భంలో వచ్చిన అతిథులకు గిరిజ చందన తాంబూల ఫలపుష్పాలను సమర్పించింది.

రంగూన్‌రౌడీ నాటకప్రదర్శనం

ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు వాణీమహల్లో సినీనటుడు 'సుధాకర్ పార్టీ' వారు పై నాటకాన్ని ప్రదర్శించారు. నాటకానికన్నా ఇందులో ప్రవేశపెట్టిన డ్యాన్సులు ఒక మాదిరిగా వున్నాయి. కాని 'రంగూన్‌రౌడీ' లాంటి పెద్దనాటకాలను తీసికొని శక్తిదాలక, రసాభాస చేసేకంటే అంతస్తునుబట్టిగిన నాటకాలను తీసుకొని ఆడుకొంటే చాలా వుత్తమంగా వుంటుంది.

కాంతారాం కంటివైద్యం

ప్రఖ్యాత దర్శక నిర్మాత వి. శాంతారాం గార్కి ఒకకంటికి జబ్బుచేయగా ఇటీవల వారంరోజులు చికిత్స పొందారు. దానివల్ల నయంగాక పోయినట్లైతే కొద్దిరోజుల్లో వారు హాలెండ్ వెళ్లి శస్త్రచికిత్స పొందాలనుకున్నట్లు తెలుస్తోంది. వీరు నిర్మిస్తున్న "నౌరంగ్" చిత్రం తాలూకుపని మామూలుగానే సాగుతోంది.

జగన్నాటకం

'పద్మశ్రీ ఫిలిమ్స్' వారు కోధవాత్రిరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న తెలుగుచిత్రం చాలాభాగం తయారైంది. ఈ చిత్రంలో అమరనాథ్, కె. వి. యస్. శర్మ, బాలకృష్ణ, కృష్ణకుమారి, సూర్యకళ, పి. హేమలత మొదలగువారు నటిస్తున్నారు. సంగీత దర్శకుడు అశ్వత్థామ. రచన రామచరణ్.

పెనుశిలా ప్రొడక్షన్స్

"శ్రీకృష్ణ పాండవయుద్ధం" అను హిందీ చిత్రాన్ని పై సంస్థవారు తెలుగులోకి డబ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు శ్రీ దత్తా ధర్మాధికారి. మాటలు, పాటలు శ్రీ అనిసెట్టి సుబ్బారావుగారు వ్రాస్తున్నారు. సంగీతం శ్రీ పీఠ రంగారావుగారు నిర్వహిస్తున్నారు. నిర్మాతలు డి. వి. నాయుడు, ఆర్. యల్. చౌదరి.

వేములవాడ భీమకవి

"ప్రమోదా ఫిలిమ్స్" వారు తెలుగులో 'వేములవాడ భీమకవి' అను 'భీమేశ్వర మహాత్మ్యాన్ని' చలనచిత్రంగా నిర్మించుటకు సన్నాహాలు జోరుగా జరుపుతున్నారు. ఈ చిత్రానికి రచయిత శ్రీ కొడాలి గోపాలరావుగారు.

సూర్యహాస్

బ్రిటిష్ చిత్ర నిర్మాత, ఇండియా చిత్ర నిర్మాత డా. వి. యన్. సిన్హా సంయుక్తంగా నిర్మించనున్న ఈ వర్ణ చిత్రంలో సూర్యహాస్‌గా మీనా కుమారి నటిస్తోంది. మొదటి ఈ చిత్రాన్ని హిందీలో నిర్మించి, తరువాత దానిని పదిహేను నిముషాల తగ్గించి ఆంగ్ల వ్యాఖ్యతో విదేశాల్లో ప్రదర్శించదలచినట్లు తెలుస్తోంది.

మరొక నెల్లూరు సంస్థ

నెల్లూరువారికి చెందిన మరొక చిత్ర నిర్మాణసంస్థ వెలసి, విజయదశమిరోజు పేరుతోనే ప్రథమ చిత్రానికి లాంఛనంగా ప్రారంభోత్సవం గూడా జరిగింది. 'దాశ ప్రకాశ్' లో జరిగిన యీ 'నల్లపరెడ్డి ప్రొడక్షన్సు' వారి చిత్రప్రారంభోత్సవంలో అనేకమంది నటీనటులు, టెక్నిషియన్లు పాల్గొన్నారు. శాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి ప్రభృతులు అతిథులకు స్వాగతమిచ్చి, బాదంకీర్ డ్రింకుతో సింపిల్‌గా సత్కరించారు.

ఈచిత్రానికి శ్రీనల్లపరెడ్డి గోపాల రెడ్డిగారు నిర్మాతట. విజయోస్తు!

పెళ్ళినాటి ప్రమాణాలు

కె.వి. రెడ్డిగారి దర్శకత్వంలో నిర్మిస్తున్న తెలుగుచిత్రం "పెళ్ళినాటి ప్రమాణాలు" దాదాపు పూర్తి అయినట్లే. బహుశా నవంబరు నెలలో విడుదల కావచ్చు.

ఇంద్రజిత్

రజనీకాంత్ దర్శకత్వంలో నిర్మింపబడుతున్న యీ తెలుగుచిత్రం షూటింగు జోరుగా జరుగుతున్నది. ఈ చిత్రంలో జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, చలం, మిక్కిలినేని, హేమలత, జమున మున్నగు ప్రముఖ నటీనటులు పాల్గొంటున్నారు. సంగీతం అశ్వత్థామ. పాటలు, మాటలు సముద్రాల రాఘవాచారి వ్రాస్తున్నారు.

భక్తాంబరీష

'శ్రీరామాఫిలిమ్స్' వారు బోళ్ళ సుబ్బారావుగారి దర్శకత్వంలో నిర్మిస్తున్న పైచిత్రం తాలూకు కొన్ని పాటలు రికార్డుచేశారు. ఈ మధ్య త్వరిత్వరగా షూటింగుకూడా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో కె. రఘురామయ్య, నాగభూషణం, ముక్కామల, చంద్రశేఖర్, రామశర్మ, కాంతకుమారి, మాలతి, కుసుమకుమారి మున్నగువారు పాల్గొంటున్నారు. ఈ చిత్రానికి సంగీతం మల్లేశ్వరరావు సమకూరుస్తున్నారు.

జపాన్ చిత్రాలు

మన చిత్రాలను జపాన్ వారికిచ్చి, వారి చిత్రాలను తీసుకొనే ఏర్పాటును, జపాన్ చిత్ర పారిశ్రామికులతో ఏ. వి. యం. అధినేత మెయ్యప్పన్ కుదుర్చుకున్నారు.

చిత్రజగత్ : శ్రీకంఠి

ప్రశ్నోత్తర వల్లి

అన్నిప్రశ్నలు శ్రీకంఠి, 18 శ్రీనివాసరెడ్డి స్ట్రీట్, టి. నగర్, మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, సవ్యమైనవిగా వుండవలెను. — సం. జ. రై.

తుమ్మూరు దశరథరెడ్డి — విజయవాడ

ప్ర: ఆర్యా! విజయావారు నిర్మిస్తున్న "అప్పు చేసి పప్పుకూడు" చిత్రం ఎంతవరకు వచ్చింది? యీ చిత్రంలో గేవాకలర్ డ్యాన్సులు వుంటాయని తెలిసింది. ఎంతవరకు నిజం?

జ: ఈ చిత్రం దాదాపు పూర్తి అయినట్లే. మీకు తెలిసిన విషయమంతా నిజమే.

* * *

పి. వెంకటసుబ్బయ్య — తెనాలి.

ప్ర: శ్రీకంఠి గారూ! 'సుదర్శన ఫిలిమ్స్' వారి 'గంగావతరణం' ఆంధ్రలో అవతరించేదెప్పుడు మహాశయా?

జ: భగీరథుని తపస్సు ఫలిస్తే గంగావతరణం జరుగుతుంది. గాబరా పడకండి!

* * *

కె. వి. శేషారెడ్డి — ఒంగోలు.

ప్ర: తోట్టెంపూడి రామయ్యచౌదరి నిర్మిస్తున్న 'పాశేరు' చిత్రం, రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తికావచ్చినా, విడుదల కాలేదు. కారణాలు తెలుపుతారా మహాశయా?

జ: అప్పుడే తొందరపడకండి! మూడవ పంచవర్ష ప్రణాళికవరకూ వేచివుండండి!

* * *

బి. రంగారెడ్డి — ఆల్లూరు.

ప్ర: ఇటీవల కొన్నివార్తలనుబట్టి ప్రఖ్యాత తెలుగునటి పి. భానుమతి చిత్రపరిశ్రమ నుండి విరమించినట్లు తెలిసింది. ఈ విషయం ఎంతవరకు నిజం?

జ: అంతా అబద్ధం! ఆమె ఈమధ్య విడుదలైన తమిళ చిత్రాల్లోకూడా నటించింది. ఆమె ఒక చిత్రాన్ని నిర్మించుటకుకూడా సన్నాహాలు చేస్తూంది!

* * *

దాసరి వెంకటేశ్వర్లు — నెల్లూరు

ప్ర: మహాశయా! జయంతివారు నిర్మిస్తున్న తెలుగుచిత్రం 'పెళ్లినాటి ప్రమాణాలు' నిర్మాత కె. వి. రెడ్డిగారని నేను, అందులో యింకా భాగస్థులున్నారని మా మిత్రుడు వాదించుకుంటున్నాము. మీ రెవరితో ఏకీభవిస్తారు?

జ: మీ మిత్రునితో ఏకీభవించాల్సి వస్తుంది కదా!

* * *

వి. రామయ్య — రావూరు.

ప్ర: శ్రీకంఠి గారూ! నటుడు, నాటక రంగస్థలంపై నటించటం కష్టమా? లేక సినిమా రంగంలో నటించడం కష్టమా?

జ: నాటక రంగస్థలంమీద నటించడమే కష్టం!

* * *

వి. కొండారెడ్డి — కావలి.

ప్ర: ప్రఖ్యాత తెలుగుతార కుమారి జమున అడ్రస్ దయచేసి తెలపండి మహాశయా!

జ: కుమారి జమున, 3 మెయిన్‌రోడ్, అడయార్, మద్రాస్—20.

* * *

కె. వెంకటేశ్వర్లు — సంగం.

ప్ర: శ్రీకంఠి గారూ! 'రాయల్ స్టూడియోస్' వారు నిర్మించిన అయిదు భాషల చిత్రం దేవసుందరి విడుదల కాకుండుటకు కారణమేమి?

జ: 'లోగుట్టు పెరుమాళ్లకెరుక'! అన్నట్లు ఈమధ్య కొన్నివార్తాపత్రికల్లో, నిర్మాత మూర్తిగారు స్టూడియో [illegible] ఇంకొంత [illegible] తెలుస్తుంది.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మద్రాసు-4. ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారిణి [illegible]
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, వణకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధముమాత్రమే వాడుము, వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు, 222, [illegible]వీధి - నెల్లూరు.

నెల్లూరుముచ్చట్లు

[6, 7 పేజీ కొరవ]

మున్సిపల్ సమావేశం

ఈ నెల 18 తేది శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారధ్యక్షతన జరిగిన నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో విక్టోరియా జానిలీఆస్పత్రిని, ప్రభుత్వ స్త్రీల వైద్యాలయంగా మార్చుటకు తీర్మానిస్తూ, ప్రభుత్వం కోరినట్లు, పై ఆస్పత్రికి సంబంధించిన భవనాలు, ఫర్నిచర్, సిబ్బంది, వసతి గృహములు, మందులు తదితర స్థిర చరాస్తులు ప్రభుత్వానికి స్వాధీనం చేయడానికి, ఆ స్పత్రి నిర్వహణలో కొంత ఖర్చును భరించుటకు, మంచినీటి సరఫరా డ్రెయినేజి వగైరా సౌకర్యాలను తామే శ్రద్ధగా చూచుటకు కౌన్సిల్ సభ్యులు అంగీకరించారు.

అగ్రహారంవారి వీధి లో వున్న స్త్రీల ట్రెయినింగ్ స్కూలు ను, మూలపేట మునిసిపల్ మిడిల్ స్కూలు భవనం లోకి మార్చుటకు అంగీకరిస్తూ, 30 వేల రూపాయలఖర్చుతో దానికి పక్కా భవనము అక్కడ నిర్మించియిస్తామని హామీ యిచ్చారు.

1957–58 సం॥పు పరిపాలనా నివేదిక కూడ ఆమోదించబడింది.

ప్రారంభంలో, మాజీకౌన్సిలర్ శ్రీ తుమ్మలచర్ల రంగయ్య మరణానికి విచారం ప్రకటిస్తూ, వారిస్మృతికి జోహారు లర్పించారు. రంగయ్య సానుభూతి చిహ్నంగా రెండు నిముషాలు మౌనం వహించిన పిమ్మట 10 నిముషాలు కౌన్సిల్ సమావేశం వాయిదా వేయబడింది.

◆ ◆ ◆

కాటన్‌జూదం

ఈ మహమ్మారి తిరుగా స్వేచ్ఛగా విహారం చేస్తున్నది. నెల్లూరులోనే గాదు - కోవూరులో కూడా యెక్కువగా వున్నదట. డి. యస్. పి. గారు మరలా తన దృష్టిని యీ రంగంవైపు ప్రసరింపచేయడం అవసరం.

◆ ◆ ◆

మైనరు ఇర్రిగేషను పనులు

పెద్ద, మధ్యరకం ప్రాజెక్టుల క్రింద కోట్లకొలది ధనం వెచ్చించ బడుతున్నది. వీటి ప్రయోజనం ఎప్పుడో, ఎంతవరకో, ఏమో తెలియదు. అందువల్లనే చిన్ననీటి వనరులకు, మైనర్ యిర్రిగేషను పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత యిస్తున్నది. అవి కూడా ఎక్కువ వ్యయంతో తక్కువ ప్రయోజనాన్ని కల్గించేవిగా వుంటున్నవి గాని, తక్కువఖర్చుతో ఎక్కువలాభాన్ని చేసేవిగా లేవు. ఇటీవల వుదయగిరి తాలూకాలో శంఖుస్థాపన చేయబడ్డ రెండు స్కీముల విషయంచూస్తే ఒకదానిలో ఎకరాకు 550 రూపాయలు, మరొకదానిలో ఎకరాకు 800 రూపాయలు ఖర్చవుతుంది. అది ఆశించిన ఆయకట్టుకు పారుదల వసతి కల్గినప్పుడు లెకంటే ఆమొత్తం యింకా పెరగవచ్చు.

ఇంతకంటే చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభదాయకమయ్యే స్కీములను ఇర్రిగేషనుశాఖ తలపెట్టడం లేదు. కోవూరు తాలూకా [illegible] యందలి 300, మర్రిపాడు చెరువులో 200, వావిళ్ళ చెరువులో 400 ఎకరాలకు పైగా

రాజకీయవాదులు వగైరాలకు భూములు యివ్వబడి, పారుదల వసతిలేక బీడుగా వుంటున్నవి. వీటికి కొద్ది ఖర్చుపెట్టి కాలువలు త్రవ్విస్తే, పెల్లువపడకుండా చేస్తే, అంతా సాగై, అధికోత్పత్తికి దోహదకరం కాగలదు. ఎందువల్లనో గాని వీటి విషయం తలపెట్టరు. మెట్ట తాలూకాలలో చెరువులు నిర్మించవద్దనము గాని, తక్షణ ఫలితాన్నిచ్చే యిలాంటి స్కీములకు ముందు ప్రాధాన్యతనివ్వమంటాము. వీటిపట్ల శ్రద్ధ వహించవలసిందిగా పి. డబ్ల్యు. డి. వారిని కోరుతున్నాము.

◆ ◆ ◆

శ్రీ సాయిబాబా మందిర ప్రవేశ మహోత్సవం

నెల్లూరు స్వతంత్ర్యోద్యాన వనం తూర్పుప్రక్కన, శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి 14 వేల రూపాయల విరాళంతో నూతనముగ నిర్మింపబడిన శ్రీ సద్గురు సాయిబాబా మందిర ప్రవేశ మహోత్సవము యీ నెల 22 తేది గురువారం ఉ. 11.30 గంటలకు ధనుర్లగ్న పుష్కరాంశమున, జయావహంగా జరిగింది. జిల్లా పలుప్రాంతాలనుండి భక్తులువచ్చి, యీ మహోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ సాయిబాబా బింబము (పెయింటింగ్ చిత్రము) 22 తేది పురవీధుల్లో వందలాది భక్తులతోటి వూరేగించబడి, పిమ్మట శ్రీ బాబా నూతన మందిరంలో, భక్తుల సమక్షంలో బింబస్థాపనం 23 తేది మధ్యాహ్నం జరిగింది.

22 తేదిన ఋత్విక్ వరణము, అఖండ స్థాపనము, అంకురార్పణము, ఆలయ సంస్కారము, కలశస్థాపనము, 23 తేది హోమాలు, పూర్ణాహుతి, నవగ్రహ జపములు, ఉపనిషత్పారాయణములు, రెండు వేలమందికి అన్నదానం కార్యక్రమం శ్రీ సాయిమందిరంలో విజయవంతంగా జరిగినవి. శ్రీ సాయిబాబా భక్తకోటి, రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొని తరించింది.

భక్తుల సౌకర్యార్థం 14 వేలు విరాళమిచ్చి శ్రీ సాయిబాబా మందిరమును నిర్మించియిచ్చిన శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారికి, పై కార్యక్రమాన్నంతటినీ తదేక దీక్షతో జయప్రదమొనర్చిన డాక్టరు శ్రీ యం. రాజగోపాలాచారిగారికి సాయి ఆశీస్సులు, భక్తుల అభినందనలు లభించగలవు.

శ్రీ బట్టేపాటి సుబ్బారెడ్డిగారు 500/. రూపాయలు విలువచేసే రెండు వెండిదీప స్తంభాలను శ్రీ సాయిబాబా మందిరమునకు బహూకరించారట.

◆ ◆ ◆

పెద్దాస్పత్రి అభివృద్ధి

ఈ నెల 20 తేది ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడిన సందర్భంలో, నెల్లూరు పెద్దాస్పత్రి పరిస్థితి ప్రస్తావనకు వచ్చింది. ఆస్పత్రిలో వుండవలసిన డాక్టర్లు కూడా లేనందున రోగులందరినీ వున్న డాక్టర్లు శ్రద్ధగా చూడలేకపోతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని రాబడింది.

డాక్టర్ల కొరత లేదు గానీ, సమస్యగా వుందని, యీ పరిస్థితుల్లో డాక్టర్ల కొరత తప్పదనీ, యిదే పరిస్థితి అన్ని జిల్లాల్లో వుందని చెప్పారు.

నెల్లూరు పెద్దాసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం ఒకలక్ష ఇరవైఅయిదు వేలు కేటాయించి వుందనీ; ఆ మొత్తంతో ప్రస్తుత ఆస్పత్రిని అభివృద్ధిచేయ ప్రయత్నించడం వాంఛనీయంకాదనీ, కావున ఇప్పుడున్న ఆస్పత్రిని అట్లాగేవుంచి, దానికి వాయవ్యమూలగావున్న పంట పొలాలనుకొని అందులో క్రొత్తవార్డులను నిర్మించడమా, లేక మునిసిపల్ ఆఫీసును కూడ పెద్దాస్పత్రిలో కలుపుకొని అభివృద్ధి చేయడమా, లేక జానిలీఆస్పత్రి చోటుకు పెద్దాస్పత్రినిమార్చి, దాని చుట్టుప్రక్కల గల భవనాలను, స్థలమును ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడమా, లేక నెల్లూరు తాలూకాఫీసు ఆవరణంలోకి మొత్తం పెద్దాస్పత్రినిమార్చి అభివృద్ధి చేయడమా అనే నాల్గు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఆలోచనలో వున్నవనీ, వీటిని మెడికల్ డైరెక్టరు, తదితర శాఖోద్యోగులచే పరిశీలింపచేయ ప్రయత్నిస్తున్నామనీ, సాధ్యమైనంత త్వరలో నెల్లూరు పెద్దాస్పత్రి అభివృద్ధిని గురించి ప్రభుత్వం శ్రద్ధవహిస్తుందని చెప్పారు.

అంతకుముందు పెద్దాస్పత్రి విషయమై ముఖ్యమంత్రి, నెల్లూరు జిల్లాడాక్టరు జె. డబ్ల్యు. శెమ్యూల్‌తో చర్చించారు.

◆ ◆ ◆

శ్రీ పి.యల్. నారాయణరావు

నెల్లూరులో స్టేట్ బ్యాంకు ఏజంటుగా పనిచేసి, యిచ్చట పదవీ విరమణచేసి రోటరీ, బాలానందం వగైరా కార్యక్రమాల్లో వుత్సాహంగా పాల్గొంటున్న శ్రీ పి. యల్. నారాయణరావు గారిని, చాలనేళ్ళ తర్వాత, కాకినాడ స్టేట్ బ్యాంకు ఏజంటుగా తిరుగా నియమించారు. శరీర దార్ఢ్యత, వుత్సాహము, సమర్థతగల నారాయణరావుగారు యిదివరకే నియమింపబడి వుండవలసింది. శ్రీ నారాయణరావుగారికి మా అభినందనలు.

◆ ◆ ◆

మోసపు సిమెంటు

చూచుటకు అచ్చం సిమెంటువలెవుండి, పకడ్బందీగా ప్యాకింగుచేయబడిన మోసపు సిమెంటు ఇటీవల కొన్నిగ్రామాలలో కొదవవారిచే అమ్మబడుతున్నదట. యిది ఇసుకలోకలిపి పూసినప్పుడుమాత్రం నిలవడంలేదట. ఇందులో పనికిరాని కర్రీ కాబడినట్లు అనుమానింప బడుతున్నది. గూడూరుతాలూకా కోట్టపాలెం వగైరా చోట్ల యీ బోగస్ సిమెంటునుకొని కొందరు మోసపోయారని ఆ పంచాయతీ అధ్యక్షుడు తెల్పుతున్నారు. ఇకముందైనా ప్రజలు మోసపోకుందురుగాక!

◆ ◆ ◆

గీత శ్రామికుల సభ

నెల్లూరుజిల్లా గీత పారిశ్రామికుల మహాసభ 1–11–58 తేది వుదయం 10 గంటలకు టౌనుహాలులో జరుగునని, సికింద్రాబాద్ మాజీ మేయరు శ్రీ టి. సాంబయ్య ఎం. ఏ., ఎల్.ఎల్. బి. గారు అధ్యక్షత వహించునని, శ్రీ గారు అర్చన్నగారు సభను ప్రారంభింతురని, గీత పారిశ్రామికులందరు హాజరుకావలసిందిగా, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ మోర్ల [illegible] ఆహ్వానిస్తున్నారు.

దేవాలయంపనికి టెండరు టెండరు నోటీసు

* * *

నెల్లూరుతాలూకా పర్వేపల్లి గ్రామంలో తెంచెపిరియందు శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానములో యీ క్రింద వివరించిన పనులకుగాను సీల్డుటెండర్లు 15–11–58 తేది సాయంకాలము 4 గంటలవరకు సదరు దేవస్థానము ఆఫీసులో తీసుకొనబడును. మిగత వివరములు దేవస్థానము ఆఫీసునందు తెలుసుకొనవచ్చును. ఎస్టిమేటు మొత్తములో 5% ధరావత్తు చెల్లించవలెను.

పని పేరు:	ఎస్టిమేటు:	శాంక్షను:
(1) దేవస్థానం ప్రహరి విస్తరణ.	2700/-	2300/-
(2) యజ్ఞశాలకట్టుట	2050/-	1800/-

—యస్. వెంకటచలం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 డిగ్రీల సీసా రూ. 1–50. ఖర్చులు వేరు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమగోదావరిజిల్లా

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు పి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

సంతృప్తిని సౌందర్యాన్ని
రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు



హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

హైదరాబాదు కాంగ్రెస్ ప్రత్యేకతలు

గత వారాంతంలో ఇక్కడ జరిగిన అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశాలకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ప్రత్యేకత వేరు - ప్రాముఖ్యత వేరు. ప్రతి కాంగ్రెసు సమావేశాన్ని ముఖ్యమైనదీ అనడం, అంగీకరించిన తీర్మానాలన్నింటినీ చారిత్రాత్మకమనడం సరిపాటైపోయిందని ప్రధాన మంత్రి నెహ్రూగారే అ. భా. కా. సం. సమావేశం ముగిసే ముందు చేసిన ప్రసంగంలో విమర్శించారు.

సాధారణంగా రెండురోజులే జరిగే సమావేశాలు ఈసారి మూడురోజులు జరిగాయి. ఢేబర్ భాయి అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత సంవత్సరంలో రెండుసార్లు జరిగే సమావేశాల్లో ఒకటి లాంఛనప్రాయంగాను, మరొకటి ప్రజలు - విలేఖరులు లేకుండా రహస్యముగా కార్యాలోచనీయంగా జరుగుతుంది. గత మార్చిలో ఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి తమ పదవికి రాజీనామా ఇవ్వదలచామని వెల్లడించిన అభిప్రాయాన్ని, దానితో కాంగ్రెసు సంస్థకు సంబంధించిన ఇతర వ్యవహారాలను కూలంకషంగా అందరూ ప్రముఖులు, అప్రముఖులుకూడా చర్చించారు. ఈసారి ఈ మూడురోజుల్లోను లాంఛనమైన బహిరంగసభలతోపాటు ప్రకాశం నగర్‌కు సమీపంలోనే ఉన్న గాంధీభవనపు ప్రకాశం హాలులో రహస్య సమావేశాలు కూడా జరిగాయి. ఇది ఈ సభల ప్రత్యేకతల్లో ఒకటి.

బహిరంగసభల్లో ప్రధానమంత్రి చేసిన ఉద్దీపింపజేసే ప్రసంగాలు మినహా ప్రత్యేకముగా చెప్పుకోతగింది ఏమీలేదు. అన్ని అధికార తీర్మానాలపై, ప్రతిపాదించిన పెద్దలు ప్రబోధాత్మకంగాను, ఏ. ఐ. సి. సి. సమావేశాల చర్చల సందర్భంలో సాధారణంగా వినబడే అల్గురాయిశాస్త్రి, డాక్టర్ సయ్యల్, మహావీర్ త్యాగి లాంటివారు ముందు వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ఆ తరువాత తమ అభ్యంతరాలను ఉపసంహరించుకున్నారు. అనధికార తీర్మానాలకు మూడు గంటలను కాంగ్రెసు అధ్యక్షుడు కేటాయించినప్పటికీ ఒక అనధికార తీర్మానాన్ని మాత్రమే అంగీకరించడానికి కార్యవర్గం అనుమతించింది. మూడవ పంచవర్ష ప్రణాళికను రూపొందించేటప్పుడు దృష్టిలో పెట్టుకోవలసిన సాంఘికార్థిక లక్ష్యాలను నిర్ణయించేటందుకు ఒక ఉపసంఘాన్ని వేయాలనే సూచనకు సంబంధించిన తీర్మానం ఇది. దీన్ని బీహారుకు చెందిన శ్యామానందన సహాయ్ ప్రతిపాదించారు. రానున్న ప్రణాళిక గురించి ఇంతముందుగా ఆలోచించడం ప్రారంభించడం ఇదే మొదలు. ప్రధానమంత్రి చెబుతున్న "పర్స్పెక్టివ్ ప్లానింగ్"కు పూర్తిగా అనుగుణ్యంగా ఉంది.

భూకమతాలపై గరిష్ట పరిమితిని మరీ తక్కువగా పెడితే వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుందని భావిస్తున్న కాంగ్రెసువాదులు చెప్పుకోదగిన విజయంసాధించి ఈ సమావేశానికి మరొక ప్రత్యేకతను కలిగించారు. నాగపూర్ మహాసభలో ఈ సమస్యపై చర్చ జరిగినప్పుడు కమతాలపై పరిమితులను పెట్టడానికైనా, పెట్టినా అవి పెద్దఎత్తున జరిగే వ్యవసాయానికి అంతరాయం కలిగించేటట్టుగా వుండకూడదని కాని విశ్వసించే వారెవరూ నోరుకదపలేదు. తీర్మానామోదం జరిగిన తరువాతమాత్రం తమ రాష్ట్రాలకుపోయి ఇష్టమొచ్చినట్లు ప్రకటనలు చేశారు. రాజగోపాలాచారి, హనుమంతయ్యలాంటి నాయకులు, మెహర్‌చంద్ మహాజన్ లాంటి మేధావులు పత్రికలద్వారా, సభలద్వారా కొంత ఆందోళన చేసి, భూసమస్య పరిష్కారంలో వాస్తవికత వుండవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. దీని ఫలితంగానేమో, 25 వ తేదిన జరిగిన రహస్య సమావేశంలో తీవ్రమైన చర్చలు జరిగాయి. చివరికి భూసంస్కరణల సమస్యను దానితో ముడిపడివున్న ఆహారోత్పత్తి సమస్యను సాకల్యంగా పరిశీలించి వచ్చే జనవరిలో జరగనున్న నాగపూరు మహాసభలో చర్చించేటందుకు తగు సూచనలు చేయడానికి 15 మంది సభ్యులుకలిగిన ఒక సంఘాన్ని వేయాలన్న మద్రాసు ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదన అంగీకరింపబడింది.

శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో మాట్లాడుతూ చిన్నచిన్న కమతాలపైన తమకుగల నమ్మకాన్ని, వ్యవసాయరంగంలో సహకార విధానం నిర్వహించగల పాత్ర గురించిన తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు. అయితే ఆయన ప్రధానంగా ప్రజాస్వామ్యవాది. ప్రజాస్వామ్యంలో ఆయన విశ్వాసం ఈ సమావేశంలో బయటపడినంతగా మరెప్పుడు బయల్పడలేదేమో! బహుజనాభిప్రాయాన్ని పాటించాలనే ఆయన సుబ్రహ్మణ్యం ప్రతిపాదనను అంగీకరించారు. బహిరంగంగాను, రహస్యంగాను జరిగిన అన్ని సమావేశాల్లోను ప్రధాని ప్రసంగించారు. ఒక్కొక్కప్పుడు 60 నిముషాలదాక మాట్లాడారు. ఆయన ప్రసంగాలనుచూస్తే పండిత జవహర్లాల్ నెహ్రూలో ఇటీవల వచ్చినమార్పు ప్రస్ఫుటమవుతుంది. ఆయనలో ఎంతో ఓర్పు, సహన భావం ఏర్పడ్డాయి. అయినప్పటికీ ఆయనకీ, సాధారణంగా రాష్ట్రాలలో కాంగ్రెసు నాయకులుగా చలామణి అయేవారికీ ఆలోచనలో, భావనలో ప్రవర్తనలోకల తేడా కూడా ఎంత ప్రగాఢమైనదో స్పష్టంగా కనపడుతుంది.

భూకమతాలను వ్యతిరేకించేవారు విజయం సాధించారని ఎందుకు చెప్పాలంటే, సమావేశారంభంలో ఏ. ఐ. సి. సి. ఆఫీసువారు నాలుగు పేజీల "నోట్" ఒకటి సభ్యులకు పంచిపెట్టారు. ఆహార సమస్య, భూసంస్కరణలు, నిరుద్యోగం, పరిపాలనా యంత్రాంగం, పరిశ్రమలు మొదలైన సమస్యల గూర్చి జరిగే చర్చలకు ప్రాతిపదికగా వుండాలని ఈ "నోట్" ఉద్దేశించబడింది. ఇందులో రాష్ట్రప్రభుత్వాలు సంస్కరణలు ప్రవేశపెట్టడంలో జాగుచేస్తున్నాయనీ, సంస్కరణల శాసనాలను వచ్చే మార్చిఆఖరుకల్లా అమలు జరపాలనీ, గరిష్టపరిమితులు తక్కువగా ఉన్నప్పుడే భూమిలేనివారికి పంచిపెట్టడానికి భూమి లభ్యమవుతుందనీ, చెప్పారు. కేవలం చర్చకోసమే ఈ "నోట్"ను తయారుచేసినా, ఏ. ఐ. సి. సి.లో ఆలోచన ఏమార్గంగా పోతున్నదో తెలుసుకోవడానికి ఇది చాలు.

ఒక్క అణుబాంబుల ప్రయోగాల గురించిన తీర్మానంతప్ప ఈ మూడు రోజుల చర్చల్లో విదేశ వ్యవహారాల ప్రసక్తిరాలేదు. ఇది ఇంకొక ప్రత్యేకత. పాకిస్తాన్ బర్మా మొదలైన దేశాల్లో ఇటీవల జరిగిన సంఘటనలగూర్చి ప్రధాని నెహ్రూ తమ అభిప్రాయాలను ఇక్కడ వెల్లడిస్తారనుకున్న వారికి ఆశాభంగం కలిగింది. ఆయన చేసిన అన్ని ప్రసంగాల్లోను, దేశీయ సమస్యల గురించే ముఖ్యంగా వెనుకబడిన దేశంలో పోవలసిన ప్లానింగ్ గురించే మాట్లాడారు.

ఈసమావేశ చర్చల్లో తెలుగువారు చాలా తక్కువమంది మాట్లాడారు. మాట్లాడిన వల్లూరు బసవరాజు, అల్లూరు సాపిసీదు గారలు మాట్లాడకుండా వుంటే బాగుండేది. రాజుగారి ప్రసంగం అత్యంత అసందర్భమైనది. సంజీవరెడ్డిగారు వ్యవసాయోత్పత్తిపై అధికార తీర్మానాన్ని బలపరుస్తూ ఉపన్యసించారు. ఆచార్య రంగా, డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతులు సమావేశంలో ఎక్కడా కనపడలేదు. (28-10-58)

కట్నీ ఛైర్మన్‌పదవి

ఆంధ్రుడైన దుర్గారావుగారి ఎన్నిక

1958 సంవత్సరం అక్టోబరు 1 తేదిన జరిగిన మునిసిపల్ ఛైర్మన్ ఎలక్షన్లలో - కట్నీకి (మధ్యప్రదేశ్) శ్రీ నార్ల దుర్గారావుగారు - కాంగ్రెసు అభ్యర్థిగా విజయం పొందారు. వీరితో పోటీచేసిన సోషలిస్టు అభ్యర్థికి 11 ఓట్లు. వీరికి 18 ఓట్లు వచ్చినవి. వీరు ఆంధ్రప్రభ సంపాదకులైన శ్రీ నార్ల వెంకటేశ్వర రావుగారికి దగ్గర బంధువులు. కట్నీలో పది ఆంధ్రకుటుంబములు వుంటున్నవి. శ్రీ దుర్గారావుగారి తాతవచ్చి కట్నీలో స్థిరమైనారు. అప్పటినుండి ఆ కుటుంబంలోనివారు కాంగ్రెసులో యుంటూ, దేశసేవ చేయుచూ మంచి ఉన్నతస్థితిలో యుంటున్నారు. లోగడ శ్రీ దుర్గారావుగారి జ్యేష్ఠసోదరులు కీర్తిశేషులైన శ్రీ నార్ల హనుమంతరావుగారు కాంగ్రెసు శాసనసభ్యులుగా (మధ్యప్రదేశ్) కూడ యుండియున్నారు. శ్రీ హనుమంతరావుగారి కుమారుడు శ్రీ భాస్కరరావుగారు వాణిజ్యములో ఆరితేరిన నిపుణుడుగా పేరొంది విలసిల్లుతున్నారు.

శ్రీ దుర్గారావుగారికి మా అభినందనలు.

వార్తలు-వ్యాఖ్యలు

(4 పేజీ తరువాయి)

గతంలో లేదు. ఆ రాష్ట్ర శ్రేయస్సు, కాంగ్రెస్ ప్రతిష్ట దృష్ట్యా ఆ కాంగ్రెస్ నాయకులు యికనైనా తగాదాలు మానడం భావ్యముగా వుంటుంది.

విశాఖ వరదలు

వానలు కురిసినప్పుడల్లా నదులు, వాగులు పొంగడం, చెరువుల గట్లుతెగి, ఆ వరదనీరు నదులలోకలిసి ఆకస్మికంగా వెల్లువలు రావడం, విశేషనష్టం కలుగడం జరుగుతున్నది. కొన్ని సందర్భాలలో అవి దైవికంగానే జరుగుతున్నవి. ఇటీవల కలత, యీవారం విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో వచ్చిన వరదలు ఆకస్మాత్ సంఘటనలుగానే, దైవికమైనవిగానే కనపిస్తున్నాయి. వరద ప్రమాదాల ఫలితంగా విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో విశేష ఆస్తి, ప్రాణనష్టం సంభవించినది. విశాఖ జిల్లాలో, అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలలో 70 గ్రామాలు నష్టపడినవని, శ్రీకాకుళం జిల్లా పాలకొండ తాలూకాలో ఆరోగ్రామాలే కొట్టుకొని పోయినవనీ, యీ గ్రామాలలోని అనేకమంది మరణించినారనీ, నాగావళినది కిరువైపులగల పరిసరాలలోను, తోటలలోను అనేకశవాలు కనపిస్తున్నవని వార్తలు తెల్పుతున్నవి. మేజర్, మైనర్ యిరిగేషన్ ప్రాజెక్టులకు కలిపి దాదాపు 25 లక్షల రూపాయలమేరకు నష్టం వాటిల్లి వుంటుందని అధికారులు అంచనా వేశారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని వరదబాధితులకు ప్రభుత్వం తక్షణమే సహాయం చేయబూనడం సంతోషించదగిన విషయం. ఎప్పుడు ఎక్కడ వరదలు వచ్చినా ప్రభుత్వం సహాయం చేస్తూనే వున్నది. ఈ సహాయాన్ని ఉపశమన చర్యగానే భావించాలి. యివి కేవలం తక్షణావసరాలే. ఆ ప్రాంతంలోపడే వర్షప్రమాణాన్ని, వెల్లువలను ఖచ్చితంగా అంచనా వేయలేకపోవడం యిలాంటి వుపద్రవాలకు మూలకారణం. అందువల్ల ఇటువంటి దురదృష్ట సంఘటనలను ముందుగానైనా నివారించడానికి ప్రభుత్వము కృషిచేయడం అవసరం. విశాఖ, శ్రీకాకుళం వరదబాధితులకు మా సానుభూతి తెలియజేస్తూ, వీరికి అన్నివిధాలా సహాయం అందించవలసిందిగా వుదారులైన దాతలను కోరుతున్నాము.

నార్లకు కేంద్ర ఉపమంత్రిత్వం?

'ఆంధ్రప్రభ' సంపాదకుడు, రాజ్యసభసభ్యులైన శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు త్వరలో కేంద్ర సమాచారశాఖ వుపమంత్రిగా నియమితులు కానున్నారని మద్రాసులో ఒక వదంతి వినిపించింది. నార్ల ప్రస్తుతం పారిస్‌కు పోయివున్నారు.

ఆంధ్రులు వుపమంత్రిత్వాలకు తప్ప అసలు మంత్రిత్వాలకు అర్హులుకారా?

వేపా రామేశం స్మృతి

మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ వేపా రామేశంగారు అస్తమించినారని తెల్పుటకు విచారిస్తున్నాము. మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులైన ప్రప్రథమాంధ్రుడు శ్రీ రామేశంగారే. అనేకసార్లు మద్రాసు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించి, న్యాయవాదుల, ప్రజల మన్ననలుపొందారు. వీరు తన యావజ్జీవితాన్ని, విజ్ఞాన సముపార్జనతోను, బహుముఖ వ్యాసంగాలతోను గడిపారు. వీరికి గణితశాస్త్రంలో మంచిపరిచయమూ, చరిత్రపరిశోధనలోకూడ ఎక్కువ మక్కువ కలదు. అఖండ ప్రతిభాసంపన్నులు, వయోవృద్ధులైన శ్రీ రామేశంమృతి ఆంధ్రులకు తీరనిసంతాపకారణం, శ్రీ రామేశంగారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

కాంక్రీట్ మిక్సర్ అమ్మబడును

కొత్తది - స్లాటర్ కంపెనీ కాంక్రీట్ మిక్సర్ అమ్మబడును.

రామిరెడ్డి దశరథరామిరెడ్డి
జస్కపాళెం (పోస్టు)
(వయా) సర్వేపల్లి - నెల్లూరుజిల్లా.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari Street, Nellore.